# చైతన్యం

సంకల్ప బలం

ఏప్రిల్ 2025

రూ. 20/-



శ్రీ విశ్వావసు నామ

ఉగాది

శుభాకాంక్షలు

శ్రీరామనవమి శుభాకాంక్షలు

## ప్రారంభం కాబోతున్న పాంబన్ 'వర్టికల్ లిఫ్ట్' వంతెన





## సుఖాంతం అయిన సునీతా విలియమ్స్ అంతరిక్ష యాత్ర




వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**



# చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

ఏప్రిల్ 2025

సంపుటి -14 సంచిక - 7


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| సునీతా విలియమ్స్ | 6 |
| ఉషా వాన్స్ | 7 |
| ఐపిఎల్ 2025 | 8 |
| వార్తా విశేషాలు | 9 |
| విశ్వావసు ఉగాది | 28 |
| సహాయం చేయడానికి.... | 29 |
| వాక్కు,ఆలోచనల జన్మస్థానము | 30 |
| ఉదయార్చన | 33 |
| బ్రహ్మ ఖండం | 34 |
| హితోపదేశం | 36 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 42 |
| జ్యోతిర్లింగ యాత్ర | 45 |
| మధురస్వప్నం | 49 |
| గజేంద్రమోక్షము | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

పాఠక దేవుళ్ళకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు .

ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం మార్చి 30వ తేదీ పాడ్యమి తిథి ఆదివారం ఉగాది పండుగ.

పురాణాల ప్రకారం, చైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు అంటే ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారు. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించిన శుభ తరుణంలో పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం ''ఉగాది''ఆచరణలోకి వచ్చిందని చాలా మంది నమ్ముతారు. చైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పండితులు చెబుతారు. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది పండుగను జరుపుకుంటారు.

తెలుగు వారి నూతన సంవత్సరం కూడా ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. అందుకే దీన్ని తెలుగు వారి తొలి పండుగ అంటారు. ఈ పవిత్రమైన రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని మామిడాకులతో అలంకరించి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు.

ఉగాది అంటే అందరికీ టక్కున గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం. తీపి, కారం, పులుపు, వగరు, చేదు, ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, మంచి, చెడుల గురించి వివరిస్తుంది. ఈ పచ్చడిలో చెరకు, అరటి పండ్లు, మామిడికాయలు, వేప పువ్వు, చింతపండు, చెరకు ముక్కలు, బెల్లం వంటి వాటిని తప్పనిసరిగా వాడతారు. అదే విధంగా ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, గోపూజ, ఏరువాక ఆచారాలను పాటిస్తారు.

ఈ సారి వచ్చే ఉగాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటారు. అంటే దీని అర్థం విశ్వానికి సంబంధించింది. ఈ కాలంలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ కొత్త ఏడాదిలో అనేక మందికి శుభ ఫలితాలు రానున్నాయి. ముఖ్యంగా వ్యాపారులకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది . అందరి కుటుంబ జీవితంలోనూ సంతోషంగా ఉంటుంది. దేశాల మధ్య వైరం, యుద్ధ వాతావరణం నుంచి ఉపశమనం లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పండితులు చెబుతున్నారు.

ముఖ్యంగా పండుగలు వచ్చాయంటే చాలు అందరికీ గుర్తుకు వచ్చేవి పల్లెటూళ్ళు . అక్కడ పండుగ జరుపుకోవడం లో అంతా ఎంతో ఆనంద పడతారు. కానీ ప్రస్తుతం గ్రామాలన్నీ చాలా వరకు ఖాళీ అయిపోయి, అక్కడి ప్రజలంతా అన్ని రకాల సదుపాయాలు, ఉపాధి అవకాశాలు లేక, వారంతా పట్టణాలకు తరలి వెళ్లి పోతున్నారు. పట్టణాలన్నీ విదేశాలను తలపించేటంత గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయి. అంతా బావుంది కానీ , అక్కడ ఇళ్ల ధరలు సామాన్యులకు అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ అభివృద్ధి చెందడం చూస్తుంటే ప్రజలకు ఆనందంగా ఉన్నా, తమ గ్రామాలు అభివృద్ధి చెందక, కనీస సదుపాయాలకు కూడా నోచుకోకపోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉంటోంది. ఉపాధి కోసం వెళ్లిన పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా సిటీ కి చేరుతున్నారు. గ్రామాలలో పెద్ద పెద్ద ఇళ్లల్లో నివసించే అలవాటుగా ఉన్న వారు , పట్టణాలలో ఫ్లాట్స్ లో చిన్న చిన్న గదుల్లో ఉండలేక ఇబ్బంది పడుతున్నారు చాలా మంది . అలా గ్రామాలు ఖాళీ ఖాళీగా ఎన్నాళ్లు? అని ప్రజలు వాపోతున్నారు.

ప్రభుత్వం వీలైనంత తొందరలో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి. ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలూ కల్పించాలి. ఖాళీగా ఉన్న గ్రామాలలో కూడా పరిశ్రమలు స్థాపించి, ప్రజలకు జీవనోపాధి కలిగించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

పండుగల ప్రాముఖ్యత:

ప్రతి పండుగను మన సాంప్రదాయాల కనుగుణంగా అక్కడ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వ అధికారులు, అదే ఊరిలో ప్రజలతో మమేకమై అంగరంగ వైభవంగా జరపాలి. ప్రతి గ్రామానికి ఆ పండుగలకు అవసరమైన వస్తువులతో, అక్కడ ఆలయాలలో లేదా ఏదైనా ప్రదేశంలో పండుగల ప్రాముఖ్యతను వివరించే ప్రోగ్రాంలు నిర్వహిస్తూ, ప్రభుత్వాధికారులు పండుగలను జరపాలి. ప్రజలతో ఏదో విధంగా ఇలా కలవడం వలన వారితో సత్సంబంధాలు ఏర్పడి ప్రజల మన్ననలను పొందుతారు ప్రభుత్వాధికారులు.

తెలంగాణాలో రాజకీయ వార్తలు:

అన్ని చోట్లా బిల్డింగ్ లు మీద మీద బిల్డింగ్ లు నిర్మిస్తున్నారు. ఎన్ని అంతస్తులు నిర్మిస్తే అంత గొప్పగా ఫీల్ అవుతున్నారు. కొనుక్కునే వాళ్ళు కూడా విదేశాలలో ఉన్న అనుభూతి అనుకుంటూ కొనుగోలు చేస్తున్నారు. నిర్మించడం తప్పు కాదు కొనుగోలు చేయడం తప్పు కాదు కానీ భవన నిర్మాణం పటిష్టంగా లేక పోవడం వలన ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది. ముఖ్యంగా నష్టపోతున్నది ఎక్కువగా నిర్మాణ పనులలో ఉన్న పేదవారే . బుధవారం రోజున భద్రాచలం లో ఐదు అంతస్థుల భవనం కూలి, పలువురు భవనం శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పర్మిషన్ ఇవ్వక నోటీసులు ఇచ్చినా ,

ఇలాంటివి కడుతున్నారు , దీనివల్ల నష్టపోయేది ముఖ్యంగా కార్మికులు . ఇలాంటివి ఎన్నో జరుగుతున్నాయి. కారణాలు తెలుసుకుని, మరల పర్మిషన్ ఇవ్వకుండా
ఇలాగ పటిష్టంగా కట్టని వారిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . శిక్ష భయపడే విధంగా ఉంటె , మరల చేయరు .

తెలంగాణలో రూ 49. 04 కోట్ల తో మరమగ్గాలకు 50 శాతం విద్యుత్ సబ్సిడీ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. 25 హెచ్ పీ సామర్థ్యం గల మోటార్ల వరకు ఈ పథకాన్ని వర్తింప జేయనుంది. దీనివల్ల సిరిసిల్ల తదితర జిల్లాల్లో మగ్గాలను వినియోగించే 10,000 ల మంది కార్మికులకు ప్రయోజనం కలగనుంది. వారికి విదేశాలకు ఎగుమతులు చేసుకునే అవకాశాలు కూడా కల్పిస్తే, వారి జీవితాలకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది అని భావిస్తున్నారు .

వ్యసనాలకు తెలంగాణలో తావులేదు, ఆన్ లైన్ బెట్టింగ్, యాప్ లపై సిట్ ఏర్పాటు చేసి శిక్ష పెంచేలా చట్టం సవరణ చేయాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రావని ... గత ప్రభుత్వ హయాంలో పార్టీ మారిన ఎమ్మెల్యే ల విషయంలో ఏం జరిగిందో, ఇపుడూ అదే జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ వార్తలు:

ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య శ్రీమతి భువనేశ్వరి --- డిజిటల్ యుగం

డిజిటల్ యుగంలో సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్నారని, గుడుపల్లె మండలం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థుల ముఖాముఖిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీమతి అన్నారు. చాలా మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోకుండా, తమ జీవితాలనే నాశనం చేసుకుంటున్నారు. విజ్ఞానంతో, మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే వారుగా తయారవ్వాలి విద్యార్థులంతా అని ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య శ్రీమతి భువనేశ్వరి అన్నారు. అవసరమైన కృషి తల్లిదండ్రులు, విద్యాలయాలలో ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలి అని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

జాతీయ వార్తలు :

వర్ణ వివక్ష:

నాకు మళ్ళీ జన్మనిస్తే తెల్లగా పుడతా కదమ్మా ... కేరళ సీఎస్ బహిరంగ లేఖ

రంగులో ఏముంది .. గుణం ముఖ్య మంటారు పెద్దలు. ఈ మాట మనసులో పెట్టుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించారామె. చీఫ్ సెక్రటరీ అయినా ఆమె శరీర రంగు గురించి అన్న మాటలు మాత్రం ఆమెను వెంటాడాయి. చివరకు తన భర్త రంగుతోనూ పోలిక తెస్తూ చేసిన పోస్టులు వెంటాడాయి. ఈ వర్ణ వివక్ష అన్నది మన భారత దేశం లోనే కాదు , అమెరికాలో, విదేశాలలో కూడా ఉంది అని చెప్పక తప్పదు.

పెద్ద సంఖ్యలో చెట్లను నరకడం మనుషుల్ని చంపడం కన్నా దారుణం --- సుప్రీంకోర్టు

పెద్ద సంఖ్యలో చెట్లను కొట్టేయడం మనుషుల్ని చంపడం కంటే దారుణమని తాజాగా ఓ కేసు విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. చట్ట విరుద్ధంగా నరికివేతకు గురైన ప్రతి చెట్టుకు రూ. లక్ష చొప్పున బాధ్యులకు జరిమానా విధించింది. విదేశాలలో ఎంతో జాగ్రత్తగా చెట్లను కాపాడుకంటారు. అమెరికాలో అయితే ప్రతి ఇంటి ముందు రెండు చెట్లు తప్పని సరిగా ఉండాలి. మన దేశంలో కూడా ఇటువంటివి ఉంటే బావుంటుంది.

అంతర్జాతీయం:

అమెరికా ఎన్ ఐ హెచ్ డైరెక్టర్ గా జయ్ భట్టాచార్య

అమెరికా వైద్య పరిశోధనలను పర్యవేక్షించే నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ ఐ హెచ్) డైరెక్టర్ గా అమెరికన్ శాస్త్రవేత్త, స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ హెల్త్ పాలసీ ప్రొఫెసర్ భట్టాచార్య నియమితులయ్యారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయ్యాక గతేడాది నవంబర్ లో ఎన్ ఐ హెచ్ 18వ డైరెక్టర్ గా నామినేట్ చేశారు. మన భారతీయులు ఈ విధంగా ఎంతో మంది అమెరికాలో ఉన్నత పదవులు చేపట్టడం హర్షదాయకం.


శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలంతా ఆర్థికంగా, ఆరోగ్య పరంగా సుఖసంతోషాలతో ఉండాలని, మన దేశ అభివృద్ధే మన అభివృద్ధిగా భావిస్తూ, ప్రజలందరు ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ ఐక్యతతో ఉండాలని కోరుకుంటోంది మీ చైతనం సంకల్పబలం..

సర్వేజనా: సుఖినోభవంతు



తీగవరపు శాంతి

# భూమికి  సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్




దాదాపు 9 నెలలపాటు అంతరిక్షం కేంద్రంలోనే ఉండిపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ , మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు ఈ తెల్లవారు ఝామున భూమిపైకి సురక్షితంగా చేరుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం -ఐఎస్ఎస్ నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక  తెల్లవారుజామున 3: 27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరానికి సమీపంలో ఉన్న సముద్ర జలాల్లో దిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి దాదాపు 9 నెలలపాటు అంతరిక్షం కేంద్రంలోనే ఉండిపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ , మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు ఈ తెల్లవారు ఝామున భూమిపైకి సురక్షితంగా చేరుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం -ఐఎస్ఎస్ నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక ఈ తెల్లవారుజామున 3: 27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరానికి సమీపంలో ఉన్న సముద్ర జలాల్లో దిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకువచ్చే డ్రాగన్ అంతరిక్ష నౌక తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఉదయం 10 గంటల 35 నిమిషాలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి తిరుగు పయనమైన ఈ అంతరిక్ష నౌక 17 గంటల పాటూ ప్రయాణించి తెల్లవారుజామున 3 గంటల 27 నిమిషాలకు భూమి పైకి చేరుకుంటుందని నాసా వెల్లడించింది. ఇదిలా ఉండగా 9 నెలల నిరీక్షణ అనంతరం భూమిపైకి చేరుకోనున్న సునీతా విలియమ్స్ రాక కోసం భారత్‌లో ఎదురుచూస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు లేఖ రాశారు. సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని నరేంద్రమోదీ ఆకాంక్షించారు. సునీతా విలియమ్స్ సాధించిన విజయాల పట్ల 140 కోట్ల మంది భారతీయులు గర్వంగా ఉన్నారని ప్రధానమంత్రి ఆ లేఖలో పేర్కొన్నారు.

క్రూ 9 మిషన్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం వెనుక ఉన్న నాసా బృందాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. సునీతా విలియమ్స్ బృందం యొక్క పట్టుదల, అంకితభావం అందరికీ స్ఫూర్తినిచ్చిందని సామాజిక మాధ్యమం లో పేర్కొన్నారు. అదేవిధంగా క్రూ మిషన్ భూమిపై సురక్షితంగా తిరిగి రావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారి ప్రయత్నాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం లో ప్రశంసించారు. కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 9 నెలల పాటు ఉండి భూమికి తిరిగి సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని శాసనసభ పతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు.

# గ్రీన్‌ల్యాండ్‌ను సందర్శించనున్న ఉషా వాన్స్



అధ్యక్షుడు ట్రంప్ వివాదాస్పద విలీనం కోసం గ్రీన్‌ల్యాండ్‌ను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో, సెకండ్ లేడీ ఉషా వాన్స్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి బృందం ఈ వారం గ్రీన్‌ల్యాండ్‌ను సందర్శించనుంది.

ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భార్య, రెండవ మహిళ ఉషా వాన్స్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధి బృందం ఈ వారం గ్రీన్‌ల్యాండ్‌ను సందర్శించనుంది. ఈ బృందంలో వైట్ హౌస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్జ మరియు ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ ఉన్నారు. వారి పర్యటన సందర్భంగా, వారు చారిత్రక ప్రదేశాలను పర్యటిస్తారు, గ్రీన్‌ల్యాండ్ వారసత్వాన్ని అన్వేషిస్తారు మరియు జాతీయ కుక్కల రేసులో పాల్గొంటారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను నిరంతరం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది, ఈ భూభాగం యొక్క వ్యూహాత్మక స్థానం మరియు విలువైన ఖనిజ వనరుల ఆధారంగా ఈ చర్య తీసుకోబడింది. తన మొదటి పదవీకాలంలో (2017-2021), ట్రంప్ డెన్మార్క్ నుండి గ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేయాలనే ఆలోచనను ముందుకు తెచ్చారు, కానీ రెండు దేశాల అధికారులు ఆ భావనను త్వరగా తిరస్కరించారు. అయినప్పటికీ, గ్రీన్‌ల్యాండ్ మరియు డెన్మార్క్ రెండూ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి, సెమీ-అటానమస్ ప్రాంతంపై తమ సార్వభౌమత్వాన్ని కొనసాగించాయి. గ్రీన్‌ల్యాండ్ వాసులలో ఎక్కువ మంది డెన్మార్క్ నుండి స్వాతంత్ర్యాన్ని ఇష్టపడుతున్నప్పటికీ, వారు యునైటెడ్ స్టేట్స్ చేత విలీనం కావడానికి అనుకూలంగా లేరని పోల్స్ సూచిస్తున్నాయి.

# ఐపిఎల్ 2025




ఐ పి ఎల్ టోర్నమెంట్ 18 వ ఎడిషన్ మార్చి 22 న ఈడెన్ గార్డెన్స్ , కలకత్తా లో అట్టహాసంగాప్రారంభం అయ్యింది. మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కలకత్తా నైట్ రైడర్స్ (KKR) మరియు రాయల్ ఛా-లెంజర్స్ బెంగళూరు (RCB) మధ్య జరిగింది.

ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మే 25 న కలకత్తాలో జరుగుతుంది. మొత్తం ఈ టోర్నమెంట్ లో 74 మ్యాచ్ లు ఉంటాయి. మొత్తం పది జట్లు పాల్గొంటున్నాయి.

ఈ టోర్నమెంట్ లో ఆడే ఆటగాళ్ల కోసం వేలంపాట నవంబర్ లో జెడ్డా లో జరిగింది. బౌలర్లు బంతి మీద ఉమ్మిని వాడకూడదన్న నిషేధాన్ని ఈ టోర్నమెంట్ లో తొలగించారు. ఇకనుంచి బౌలర్లు బంతిని తమ ఉమ్మితో 'మెరుపు' తేవచ్చు.

పది జట్ల కెప్టెన్ల వివరాలు:

1. చెన్నై సూపర్ కింగ్స్ - రుతురాజ్ గాయిక్వాడ్
2. ఢిల్లీ కాపిటల్స్ - అక్సర్ పటేల్
3. గుజరాత్ టైటాన్స్ - శుభమాన్ గిల్
4. కలకత్తా నైట్ రైడర్స్ - అజింక్యా రహానే
5. లక్నో సూపర్ జెయింట్స్- రిషభ్ పంత్
6. ముంబై ఇండియన్స్ - హార్దిక్ పాండ్య
7. పంజాబ్ కింగ్స్ - శ్రేయస్ అయ్యర్
8. రాజస్థాన్ రాయల్స్ - సంజు శాంసన్
9. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - రజత్ పాటేదార్
10. సన్ రైజర్స్ హైదరాబాద్ - ప్యాట్ కుమ్మిన్స్

ఈ ట్రోఫీని ఇప్పటివరకు ఎక్కువసార్లు చెన్నై సూపర్ కింగ్స్ టీం 5 సార్లు గెలుచుకుంది. 2010,2011,2018, 2021మరియు 2023 లో ఈ టీమ్ ట్రోఫీ గెలిచింది.

అలాగే ముంబై ఇండియన్స్ జట్టు కూడా 5 సార్లు, 2013, 2015, 2017, 2019 మరియు 2020 ట్రోఫీ గెలిచింది.

ఆ తరువాత స్థానంలో ఉన్న కలకత్తా నైట్ రైడర్స్ 3 సార్లు 2012, 2014 మరియు 2024 లో ట్రోఫీ గెలిచింది.

రాజస్థాన్ రాయల్స్(2008), సన్ రైజర్స్ హైదరాబాద్ (2016) మరియు గుజరాత్ టైటాన్స్ (2022) ఒక్కొక్క-సారి ఈ ట్రోఫీని గెలుచుకున్నాయి.

ఆటగాళ్ల కోసం జరిగిన వేలంపాట లో 27 కోట్ల రూపాయలతో రిషభ్ పంత్ మొదటి స్థానంలో నిలిచాడు. మొత్తం 182 ఆటగాళ్లకోసం రు. 639. 5 కోట్లు వేలంపాట పలికింది.

# వార్తా విశేషాలు

## భద్రాద్రి శ్రీరామనవమి వేడుకలు



ఏప్రిల్ 6న భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాడ వీధుల విస్తరణకు అవసరమైన సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. స్వామివారి కళ్యాణం రోజునే ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడ వీధుల పనుల విస్తరణ పనులను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

భద్రాచలంలో శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష

భద్రాచలంలో ఏప్రిల్ 6న జరగనున్న సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరౌతారని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో కల్యాణోత్సవ ఏర్పాట్లను  మంత్రి ఆదివారం పరిశీలించారు. భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి అభివృద్ధి పనుల్లో భాగంగా మాడ వీధులకు సంబంధించిన  పనులను ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి పొంగిలేటి తెలిపారు. కల్యాణానికి వచ్చే భక్తులంతా శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని.. సురక్షితంగా ఇంటికి చేరేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## వరుణ 25: ఇండో-ఫ్రెంచ్ నావల్ డ్రిల్స్ ప్రారంభం



**23వ భారతదేశం-ఫ్రాన్స్ నావికా విన్యాసం VARUNA మార్చి 19-22, 2025 వరకు జరిగింది, ఇది సముద్ర సహకారాన్ని బలోపేతం చేస్తుంది. ఇందులో అధునాతన వాయు, ఉపరితల మరియు ఉప-ఉపరితల విన్యాసాలు ఉన్నాయి.**

**భారతదేశం-ఫ్రాన్స్ ద్వైపాక్షిక నావికా విన్యాసం, VARUNA యొక్క 23వ ఎడిషన్, మార్చి 19 నుండి 22, 2025 వరకు జరిగింది, ఇది రెండు దేశాల మధ్య శాశ్వత సముద్ర భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తుంది. 2001లో మొదటిసారి జరిగిన VARUNA నావికా సహకారం మరియు పరస్పర సామర్థ్యాన్ని పెంపొం-దించడానికి కీలకమైన వేదికగా అభివృద్ధి చెందింది. ఈ సంవత్సరం వ్యాయామంలో ఉపరితలం, భూగర్భ మరియు వాయు డొమైన్‌లలో విస్తృత శ్రేణి సముద్ర విన్యాసాలు ఉంటాయి. యుద్ధ విమానాలు, డిస్ట్రాయ-ర్లు, ఫ్రిగేట్‌లు మరియు భారతీయ స్కార్పీన్-క్లాస్ జలాంతర్గామితో పాటు విమాన వాహక నౌకలు విక్రాంత్ మరియు చార్లెస్ డి గల్లె సంయుక్తంగా పాల్గొనడం రెండు నౌకాదళాల మధ్య భాగస్వామ్యం యొక్క బలాన్ని ప్రదర్శిస్తుంది. ఫ్రెంచ్ రాఫెల్-M మరియు భారతీయ MiG-29K జెట్‌ల మధ్య మాక్ ఎయిర్-టు-ఎయిర్ కంబాట్‌తో సహా అధునాతన వాయు రక్షణ మరియు యుద్ధ విన్యాసాలు, VARUNA-2025 యొక్క ముఖ్యాంశాలలో ఉన్నాయి. నీటి అడుగున డొమైన్ అవగాహనను మెరుగుపరచడానికి జలాంత-ర్గామి వ్యతిరేక యుద్ధ విన్యాసాలు కూడా నిర్వహించబడతాయి, ఉపరితల యుద్ధ కార్యకలాపాలు సమ-కాలీకరించబడిన నావికా విన్యాసాలను ప్రదర్శిస్తాయి. సముద్రంలో నౌకాదళాల భర్తీ వ్యాయామాలు లాజి-స్టికల్ సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తాయి, స్వేచ్ఛాయుతమైన, బహిరంగమైన మరియు సురక్షితమైన సముద్ర వాతావరణాన్ని నిర్ధారించడంలో ఉమ్మడి నిబద్ధతను మరింత బలోపేతం చేస్తాయి. ఈ వ్యాయామం ప్రాంతీయ సముద్ర స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో భారతదేశం మరియు ఫ్రాన్స్ మధ్య**

సన్నిహిత సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఉత్తమ పద్ధతుల మార్పిడిని పెంపొందించడం ద్వారా, సంక్లిష్ట సముద్ర పరిస్థితులలో సజావుగా పనిచేయడానికి రెండు నావికాదళాల సామర్థ్యాన్ని VARUNA-2025 బలోపేతం చేస్తుంది. ఈ వ్యాయామం భారతదేశం మరియు ఫ్రాన్స్ మధ్య లోతైన మరియు శాశ్వత భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తుంది, సముద్ర శాంతి మరియు భద్రత కోసం వారి భాగస్వామ్య సాధనలో.

## రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ఈ రోజు(March 21) ప్రారంభం అయ్యాయి. వచ్చే నెల 4 వ తేదీ వరకు కొనసాగుతాయి. ప్రతిరోజు ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుంది. పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఆ పరిసరాల్లో బీఎన్ స్ కింద 163 సెక్షన్ విధించారు.

మొదటి రోజు భాష పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాలలోపు వచ్చిన విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 9 వేల 403 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వారి కోసం మొత్తం 2 వేల 650 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)

లోక్‌సభలో సీట్ల సంఖ్యను జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే అది దక్షిణ భారత దేశానికి నష్టం కలిగిస్తుందని తెలంగాణా ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంచేశారు.



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో శనివారం నిర్వహించిన 'న్యాయమైన పునర్విభజన'సంయుక్త కార్యాచరణ కమిటీ తొలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్‌సభ సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణ భారత రాష్ట్రాలకు అవకాశమివ్వాలని ఆయన కోరారు.
నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై రేపు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే పార్టీ ఆధ్వరంలో చెన్నైలో జరిగే బీజేపీ యేతర రాష్ట్రాల నాయకుల సమావేశం జరగనుంది. ఈ సమావేశాని రాష్ట్రం నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ  ప్రతినిధులు హాజరుకానున్నారు. నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చే జరగలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.

కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం చేస్తుందని... డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చే జరగలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాదులో ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అసత్య ప్రచారం చేస్తున్నారంటూ  కిషన్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్న ఆయన... దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదంటూ హితవు పలికారు.

## భారతీయ ప్రత్యేకత అయిన భిన్నత్వంలో ఏకత్వం

భారతీయ ప్రత్యేకత అయిన భిన్నత్వంలో ఏకత్వం మహాకుంభ మేళాలో ప్రతిభించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈ రోజు లోక్‌సభలో ఆయన ప్రసంగించారు. కుంభమేళాలో భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచం మొత్తం చూసిందన్నారు.



కోట్లాది మంది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించడం లో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసిందని పేర్కొన్నారు.  ఈ విజయంపై దేశ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. (వాయిస్ 34 సెకన్లు) అదేవిధంగా నీటి సంరక్షణ ప్రాముఖ్యతను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ... భారతదేశంలో అనేక నదులు ఉన్నాయని, వాటిలో కొన్ని అంతరించిపోతున్నాయని అన్నారు. మహా కుంభమేళా నుండి ప్రేరణ పొంది నదీ ఉత్సవాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణ ప్రాముఖ్యతను ఇటువంటి కార్యక్రమాలు తెలియజేస్తాయని నరేంద్రమోదీ చెప్పారు.

## మహిళా కమిషన్

సినిమాలలో  మహిళలను కించపరిచే, అసభ్యకరమైన నృత్యాలను  వెంటనే నిలిపివేయాలని,దర్శకులు, కొరియోగాఫర్లు, సంబంధిత వ్యక్తులు బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సూచించింది. సినిమాలలో  మహిళలను కించపరిచే, అసభ్యకరమైన నృత్యాలను  వెంటనే నిలిపివేయాలని,దర్శకులు, కొరియోగాఫర్లు, సంబంధిత వ్యక్తులు బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సూచించింది. ఇటీవల సినిమాలలో మహిళలను  కించపరిచేలా వస్తున్న డ్యాన్స్ లపై వచ్చిన ఫిర్యాదులపై  కమిషన్ స్పందించింది.  ఈ విషయంలో సినీ ప్రముఖులు స్వీయ నియంత్రణ పాటించాలని సూచించింది. సినిమా వినోదానికే పరిమితం కావాలని, సమాజంలోని వివిధ వర్గాల వారిని కించపరిచేలాంటి చిత్రీకరణపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని  మహిళా కమిషన్  హెచ్చరించింది.

## బీహార్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి , ప్రధానమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు




బీహార్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పురాతన కాలం నుంచి జ్ఞానం, అభివృద్ధికి బీహార్ నిలయంగా ఉందని రాష్ట్రపతి సామాజిక మధ్యమంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమ ప్రతిభ, దృఢ సంకల్పం, కృషి ద్వారా అభివృద్ధి చెందిన బీహార్ తో పాటు, సంపన్న భారతదేశాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఆమె ఆశాభావం

వ్యక్తం చేశారు. ఎందరో వీరులు, గొప్ప వ్యక్తులు పుట్టిన బీహార్ రాష్ట్రం దేశం గర్వించేలా అభివృద్ధివైపు అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతిలో కష్టపడి పనిచేసే ప్రతి-భావంతులైన ప్రజలు.. కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రమైన బీహార్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు.

## ప్రపంచ వాతావరణ అవగాహన దినోత్సవం

వాతావరణ కాలుష్య నివారణా చర్యలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆదివారం ప్రపంచ వాతావరణ అవగాహన దినోత్సవం నిర్వహి-స్తున్నారు. వాతావరణ మార్పులను అంచనా వేయడం, భూతాపాన్ని తగ్గించడం, ప్రకృతిని పరిరక్షిం-చడం వంటి అంశాలపై అవగా-హన కల్పించడం ఈ కార్యక్రమ నిర్వహణలోని ముఖ్యోద్దేశం. అడవులను విచక్షణా రహితంగా నరికి వేయడం పెట్రోల్ డీజిల్ వంటి ఇంధనాలను అధికారంగా వినియోగించడం వంటి చర్యల-కు స్వస్తి పలకడం ద్వారా మనం వాతావరణాన్ని పరిరక్షించుకో-వచ్చునని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. ప్రకృతి సమతూ-కాన్ని కాపాడుతూ ప్రస్తుత, భవిష్య-త్ తరాల వారికి ఉజ్వల భవిష్యత్ అందించడమే ఈ కార్యక్రమ ని-ర్వహణలోని ముఖ్యోద్దేశం. 1950వ సంవత్సరం మార్చి 23న ప్రపంచ వాతావరణ సంస్థ ఏర్పాటైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈరోజును ప్రపంచ వాతావరణ అవగాహన దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.




## అంతర్జాతీయ క్షయ దినోత్సవం

అంతర్జాతీయ క్షయ దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వ-హిస్తున్నారు. క్షయ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడు-తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో నిక్షయ శిబిరాలను ఏర్పాటు చేసి 100 రోజుల ప్రత్యేక కార్యక్ర-మాన్ని చేపట్టింది.


టీబీ ముక్త్ భారత్ ను నిర్వహించడంలో వనపర్తి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. వనపర్తి జిల్లాలో టీబీ నివారణ కోసం అమలు చేసిన కార్యక్రమాల గురించి జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్




సాయినాథ్ రెడ్డి ఆకాశవాణికి వివరించారు. టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా  కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

## అమరవీరుల సంస్మరణ దినం

భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ భగత్ సింగ్, సుఖ్ దేవ్ థాపర్, శివరాం రాజ్ గురుల ఆత్మార్పణను గుర్తు చేసుకుంటూ ఆదివారం అమరవీరుల సంస్మరణ దినం పాటిస్తున్నారు. 1931వ సంవత్సరం మార్చి 23వ తేదీన ప్రస్తుత పాకిస్తాన్లోని లాహోర్ పట్టణంలో ఈ ముగ్గురు యోధులను బ్రిటిష్ వలస పాలకులు ఉరి తీశారు. ఈ సంఘటన భారత స్వాతంత్ర్య పోరాటంలో



ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. దేశం కోసం ప్రాణాలను అర్పించిన ఈ అమరవీరుల సేవలను ప్రతి ఏటా మార్చి 23వ తేదీన భారతదేశ ప్రజలు గుర్తు చేసుకుంటూ... ఆ వీరులకు అంజలి ఘటిస్తున్నారు.

## రాష్ట్రంలో ఈ ఏడాది విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన లేదు

రాష్ట్రంలో ఈ ఏడాది విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన లేదని రాష్ట్ర సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ-TGSPDCL సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షులు Dr జస్టిస్ D నాగార్జున్ అధ్యక్షతన -TGSPDCL, ఆదాయం, రిటైల్ సరఫరా, రాయితీ లాంటి అంశాల ప్రతిపాదనలపై ఈ రోజు బహిరంగ విచారణ మొదలైంది. హైదరాబాద్ లోని విద్యుత్ నియంత్రణ భవన్ లో జరుగుతున్న బహిరంగ విచారణకు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ముషారఫ్ ఫరూఖి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన లేదని CMD కమిషన్ కు తెలియజేశారు. ఆదాయ అంతరం 9 వేల 758 కోట్ల రూపాయిలుగా ఉందని, ఈ అంతరాన్ని ప్రభుత్వమే రాయితీల రూపంలో భర్తీ చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు.

## రైల్వే శాఖ



భారతీయ రైల్వేలను మరింత మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ పని తీరుపై లోక్‌సభలో ఈరోజు జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ... 2020 నుండి దేశంలో ప్రయాణీకుల ఛార్జీలు పెంచలేదని, ఇతర దేశాలతో పోలిస్తే భారత్ లో తక్కువ ఛార్జీలను అమలు చేస్తున్నామన్నారు. దేశంలో రైలు ప్రమాదాలను తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రైల్వే ప్రయాణీకుల భద్రతపై దృష్టి సారించామన్నారు. అదేవిధంగా జనరల్ కోచ్ ల సంఖ్య తగ్గించలేదని మంత్రి స్పష్టం చేసారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్వికాస పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి తెలిపారు. 712 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్‌తో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ఇప్పటివరకు 35 శాతం పూర్తి అయిందని ఈ రోజు సామాజిక మధ్యామంలో తెలిపారు. దక్షిణ బేస్మెంట్ ఫినిషింగ్ పనులు, దక్షిణ అప్రోచ్ రోడ్డు, రెండు యూటీజీల పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రస్తుతం ఉత్తర, దక్షిణ భవనాల సివిల్ పనులు, ఎయిర్ కంకోర్సు నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, దక్షిణ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, రెండు అదనపు యూటీజీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# టిటిడి

## టిటిడి పాలకమండలి

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పాలకమండలి ఈరోజు తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమావేశమైంది. పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ... 5 వేల 258.68 కోట్ల రూపాయలతో 2025-26 టిటిడి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. విదేశాల్లో కూడా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలు నిర్మించేందుకు ప్రత్యేకమైన ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. స్వామివారి ఆస్తులు అన్యక్రాంతం కాకుండా... స్థిరాస్తులు పరిశీలనపై కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామన్నారు. త్వరలో ఏఐ టెక్నాలజీ ద్వారా భక్తులకు మరింత సులభతరంగా శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపాయాల కల్పన పై చర్యలు చేపడతామన్నారు.

## తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన



తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మూడోదశ విచారణ కలెక్టరేట్ లో జస్టిస్ సత్యనారాయణ మూర్తి సమక్షంలో ఈరోజు కూడా కొనసాగింది. తిరుపతి జిల్లా మాజీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుబ్బారాయుడు, టీటీడీ గోశాల డైరెక్టర్ హరినాథ్, మాజీ సివిఎస్వో శ్రీధర్, మాజీ డిఎస్పీ రమణ, నలుగురు సిఐలు, ఆరుగురు ఎస్ ఐలు, నలభై మంది హోం గార్డులు సహా ఇతర సిబ్బందిని అందరినీ ఒకేసారి విచారిస్తున్నారు.

## తెలంగాణకు ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణకు గ్రామీణ మౌలిక వసతుల నిధి - ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు - నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శాసనసభ ప్రాంగణంలోని కార్యాలయంలో నిన్న సీఎంను షాజీ కలిశారు. ఈ సందర్భంగా జరిగిన భేటీలో సీఎం మాట్లాడుతూ... సహకార సొసైటీలను బలోపేతం చేయాలని... కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని షాజీ కేవీని రేవంత్ రెడ్డి కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి.. రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని కోరారు. కొత్త జిల్లాల్లో సీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి షాజీ కేవీ ప్రతిపాదించారు.

## మహిళలకు మినీ పారిశ్రామిక పార్కులు




తెలంగాణ వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో మహిళలకు మినీ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శనివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహంపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం సమాధానమిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలను అన్ని విధాలా ప్రోత్సహించేలా వారికి శిక్షణ కోసం అకాడమీ నెలకొల్పుతామని ప్రకటించారు. టి-ప్రైడ్ పథకం కింద రూ.75 లక్షలలోపు రుణాలు తీసుకున్నవారికి 45 శాతం, రూ.10 లక్షలలోపు రుణాలు పొందిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు మూడో వంతు రాయితీ ఇవ్వనున్నట్లు మంత్రి వివరించారు.



## ఉగాది నుంచి తెలంగాణలో  రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ

 తెలంగాణలో  రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ ఈ ఉగాది పర్వదినాన ప్రారంభిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజుర్ నగర్ లో శ్రీకారం చుడతారని  తెలిపారు. ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులు ఒక్కొక్కరికి ... ఆరు కేజీలు సన్న బియ్యం అందిస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన దొడ్డు బియ్యం పక్కదారి పట్టడం వల్లే.. సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు... మంత్రి  స్పష్టం చేసారు.

## రెండేళ్ల D.Ed కోర్సులో ప్రవేశానికి నిర్వహించే DEE సెట్‌కు దరఖాస్తులు స్వీకారం

రెండేళ్ల D.Ed కోర్సులో ప్రవేశానికి నిర్వహించే DEE సెట్‌కు ఈ రోజు నుంచి దరఖాస్తులు స్వీకరించను-న్నారు. ఇంటర్ పాసైన విద్యార్థులు మే 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 25న ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. సకాలంలో కౌన్సెలింగ్ పూర్తి చేసి వీలైనంత త్వరగా తరగతులను ప్రారంభించే ఉద్దే-శంతో విద్యాశాఖ రెండు నెలల ముందుగానే ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే రాష్ట్రంలోని రెసిడెన్షి-యల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే RJC సెట్ కు కూడా ఈ రోజు నుంచి ఆన్లైన్లో దరఖా-స్తులు స్వీకరిస్తారు.

## దేశవ్యాప్తంగా అరకు కాఫీ బ్రాండ్ కు విస్తృత ప్రచారం




దేశవ్యాప్తంగా అరకు కాఫీ బ్రాండ్ కు విస్తృత ప్రచారం-లో భాగంగా...పార్లమెంటు ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు క్యాంటీన్లు ఏర్పాటు చేశారు.  పార్లమెంటు సభ్యులు  అల్పాహార కాంటీన్ సంగం-1లో... అరకు కాఫీ స్టాల్ ను పార్లమెంటరీ వ్య-వహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు,  రాజ్యసభ క్యాంటీన్‌లో వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్  ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో  గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడు-

తూ... సుమారు లక్షా యాభైవేల మంది రైతులు ఆర్గానిక్ పద్ధతిలో అరకు కాఫీని తయారు చేస్తున్నట్లు వివరించారు.

## ఒకే ఏడాది 20 వేల కోట్ల రూపాయిల పంట ఋణ మాఫీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు- తుమ్మల నాగేశ్వర రావు



ఒకే ఏడాది 20 వేల కోట్ల రూపాయిల పంట ఋణ మాఫీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శాసనసభలో వివిధ పద్దులపై చర్చ జరుగుతున్న సందర్భంలో మంత్రి కలుగజేసుకుని ఈ విషయం చెప్పారు. కుటుంబాని-కి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలను తమ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. రైతు భరోసా పథకం కింద, 33 వేల కోట్ల రూపాయలను రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. అంతకు మూందు BJP సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ, పంట రుణాలు రైతులందరికీ మాఫీ కాలేదనీ, మిగిలిన రైతులకూ ఋణ మాఫీ చేయాలని సూచించారు. ఉదయం శాసన సభ సమావేశం అవుతూనే, BRS, BJP సభ్యులు ఈ విషయమై పంట ఋణ మాఫీని రైతులందరికీ అమలుచేయాలని కోరుతూ నిరశన వ్యక్తం చేశారు. BRS సభ్యులు నినాదాలు చేస్తూ, ప్ల కార్డులు చూపుతూ నిరసన వ్యక్తం చేశారు.

## మానవ మనుగడకు నీరు జీవనాధారం - ప్రధానమంత్రి

నీటి సంరక్షణ, స్థిరమైన జలవనరుల అభివృద్ధిని ప్రోత్సహించడం వంటి ప్రభుత్వ చర్యలు నీటి పట్ల దేశ నిబద్ధతను సూచిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరించే వీడియో సందేశాన్నిఈరోజు ఆయన సామాజిక మా-ధ్యమంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా మానవ మనుగడకు నీరు జీవనాధారమని, భవిష్యత్ తరాల కోసం దానిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

## నీటి సంరక్షణను ఒక సామూహిక ఉద్యమం- కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్

కేంద్ర ప్రభుత్వం నీటి సంరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చిందని కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా జల్ శక్తి అభియాన్, క్యాచ్ ది రెయిన్-2025 కార్యక్రమాన్ని హర్యానాలోని పంచకులలో తౌదేవి లాల్ స్టేడియం నుండి మంత్రి ప్రారం-భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ కింద ప్రభుత్వం కోట్లాది గృహాలకు కుళాయి నీటిని అందించిందన్నారు. అటల్ భూగర్భ జల పథకం నీటి మట్టంపై అవగాహన పెంచిందని మంత్రి వివరించారు.

## విశాఖ స్టేడియంలో మహిళ వరల్డ్ కప్ మ్యాచ్ లకు ఆతిథ్యం

విశాఖపట్నంలోని ACA- VDCA స్టేడియంలో భవిష్యత్ లో మరిన్ని IPL మ్యాచ్ లు జరిగేలా కృషి చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తెలిపారు. భారత్ జట్టుకు కలిసి వచ్చే విశాఖ స్టేడియాన్ని మరిన్ని హంగులతో తీర్చిదిద్ది అంతర్జాతీయ మ్యాచ్ లు జరిగేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్ జట్టుకు హోం గ్రౌండ్ గా ఉన్న విశాఖ స్టేడియం..... మహిళ వరల్డ్ కప్ మ్యాచ్ లకు కూడా ఆతిథ్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా రూపు దిద్దే పనిలో ఉన్నట్లు కేశినేని శివనాథ్ తెలియజేశారు.

## షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల హేతుబద్దీకరణ బిల్లు చారిత్రాత్మకం- దామోదర రాజనరసింహ



షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల హేతుబద్దీకరణ బిల్లు 2025 ను శాసన సభలో ప్రవేశ పెట్టడం చారిత్రాత్మకమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పేర్కొన్నారు. ఈరోజు శాసనసభలో బిల్లు ఉద్ధేశ్యాలను, నేపధ్యాలను మంత్రి వివరించారు. సామాజిక మార్పుకు దోహదం చేసే మౌలిక అంశం విద్యే అని చెబుతూ... విద్య తోనే సమాజం క్రియాశీలంగా ఉంటుందని మంత్రి అన్నారు. అత్యంత అణచివేతకు గురయిన వర్గాలకు విద్యలో రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

అసెంబ్లీ చర్చ

రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా, బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేదిగా ఉందని కాంగ్రెస్ సభ్యులు బలూ నాయిక్ అన్నారు.

రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా, బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేదిగా ఉందని కాంగ్రెస్ సభ్యులు బలూ నాయిక్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు మూలం అయిన నిధులు, నీళ్ళు, నియామకాల ఆకాంక్షలను గత ప్రభుత్వం అవహేళన చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వార్షిక బడ్జెట్ ఉందన్నారు. అది భవిష్యత్ తెలంగాణ కు బలపైనా పునాదిగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే పదేళ్ళలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అవసరం అయిన దార్శనికతను ఈ బడ్జెట్ ప్రతి ఫలించిందనీ బాలూ నాయిక్ చెప్పారు.

అసెంబ్లీ చర్చ


2025-26 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందని, ప్రతి రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేదిగా ఉందనీ మాజీ ఆర్థిక మంత్రి, BRS సభ్యులు హరీష్ రావు విమర్శించారు. శాసనసభ లో 2025-26 వార్షిక బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ, ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. ఎన్నికల ముందు సంస్కరణలు అమలుచేస్తామని ప్రజలకు వాగ్దానాలు చేసి, ఇప్పుడు వాటిని విస్మరించారని ప్రభుత్వం-

పై విమర్శలు చేశారు. రైతుల పంట రుణమాఫీ, రైతు బంధు కార్యక్రమాలు, ఏ ఒక్క గ్రామం లో పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. గత ఏడాది బడ్జెట్ 2 లక్షల 91 వేల కోట్లు బడ్జెట్ ను ప్రతిపాదించిన ప్రభుత్వం, సవరించిన బడ్జెట్ పేరుతో భారీగా కుదించిందని అన్నారు. హైదరాబాద్ -ట్రిపుల్ R ప్రాజెక్టు భూసేకరణకు భారీ గా నిధులు ఇచ్చినట్లు చెప్పారని, అయితే ఒక్క ఎకరా కూడా సేకరించలేదని ఆరోపించారు. పంటల బోనస్, ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయిలు, RTC ని ప్రభుత్వంలో విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు వంటి పలు హామీల ఊసే ప్రభుత్వం చేయలేదని గుర్తుచేశారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే రాష్ట్ర ఆదాయం గత ఏడాదిగా తగ్గిందనీ, GST వృద్ధి రేటు అత్యంత తక్కువగా నమోదైందని ఆరోపించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు-నిరసన**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ నినాదాలు చేశారు. 15 నెలల వ్యవధిలోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రం సున్నా అని విమర్శించారు.

## మెరుగైన పంటలు, బలమైన ఆరోగ్య సంరక్షణ, వాతావరణ స్థితిస్థాపకత కోసం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్




దేశంలో మెరుగైన పంటలు, బలమైన ఆరోగ్య సంరక్షణ, వాతావరణ స్థితిస్థాపకత కోసం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ (AI) దోహదపడుతుందని కేంద్ర ఐ.టి. శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. న్యూఢిల్లీలో బిల్ అండ్ మెలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌ను కలిసిన అనంతరం మాట్లాడుతూ, ఇండియా AI మిషన్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంపై త్వరలో సంతకం చేయనున్నామని తెలిపారు.



## ఇసుక బజార్ ప్రారంభం

ఇసుక బజార్ ప్రారంభం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హైదరాబాద్  నగరం చుట్టూ ప్రతి 30 కిలో మీటర్లకు ఒక ఇసుక బజారును ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి తెలిపారు. ఇసుక విక్రయాల్లో దళారుల మోసాలను అరికట్టే క్రమంలో  ప్రభుత్వం  ఈ నిర్ణయం తీసుకుందని ఆయన  చెప్పారు.  రాజేంద్ర నగర్ నియోజకవర్గం వట్టినాగులపల్లిలో ఇసుక బజార్ ను ఆయన నిన్న ప్రారంభించారు.  ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందని, సన్న ఇసుక ధర  టన్నుకు 18 వందల రూపాయలు,  దొడ్డు ఇసుక టన్ను  16 వందలుగా నిర్ణయించామని, ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడం ద్వారా  పొందవచ్చని చెప్పారు.  ఆ శాఖ  ముఖ్యకార్యదర్శి   శ్రీధర్, డైరెక్టర్ శశాంకల  ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైసినా డైలాగ్ 2025

ప్రపంచ దేశాలు తమ జాతీయ భద్రతా దృష్ట్యా వాణిజ్య నిర్ణయాలు తీసుకుంటున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన రైసినా డైలాగ్ 2025లో ఆయన ప్రసంగిస్తూ.. మునుపెన్నడూ లేని విధంగా ప్రపంచ ఆర్థిక వ్యూహాలలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు ఖర్చు-సమర్థత కంటే సురక్షితమైన నమ్మదగిన భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పారు. భారతదేశం ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, అమెరికా, ఇంగ్లాండ్ లతో వాణిజ్య చర్చలలో పాల్గొంటోందని తెలిపారు. భారత్ అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలవాలని కోరుకుంటోందని జైశంకర్ మాట్లాడుతూ...




## డిజిటల్ చెల్లింపుల లావాదేవీలకు ప్రోత్సాహక పథకం

డిజిటల్ చెల్లింపుల లావాదేవీల్లో వినియోగదారులు, చిరువ్యాపారులకు ఉపయుక్తమయ్యేలా  1500 కోట్ల రూపాయల విలువైన ప్రోత్సాహక పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కింద 2 వేల రూపాయల లోపు చిన్న మొత్తాల యూపీఐ లావాదేవీలకు వ్యాపారి రాయితీ రేటును కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్య-

క్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని కేంద్ర సమాచార, ప్రసారశాఖ  మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు పాడి పరిశ్రమకు అవసరమైన ఆధునిక మౌలిక వసతుల కోసం రాష్ట్రీయ గోకుల్ మిషన్, నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ పథకాల ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు అదనంగా 2వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు.

## గేట్-2025 ఫలితాలు విడుదల




గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్..గేట్-2025లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేపర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో-ని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన సాదినేని నిఖి-ల్‌చౌదరి, అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో తెలంగాణలోని వరంగల్‌కు చెందిన కీర్తి రేవంత్‌కుమార్ జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. గత నెల 1, 2, 15, 16 తేదీల్లో దేశవ్యాప్తంగా గేట్ ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. ఆ ఫలితాలను ఐఐటీ రూర్కీ బుధవారం సాయంకాలం విడుదల చేసింది. మొత్తం 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహించారు.

## హైదరాబాద్ లో  గ్లోబల్  కెపాబిలిటి  సెంటర్



హైదరాబాద్ లో  గ్లోబల్  కెపా-బిలిటి  సెంటర్ (జీసీసీ) నెలకొ-ల్పేందుకు  అమెరికాకు చెందిన ఫాస్ట్ ఫుడ్  దిగ్గజం  మెక డోనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో అవగా-హన కుదుర్చుకుంది.  ఆ సంస్థ చైర్మన్, సీఈవో క్రిస్  కెంప్కెజె-న్స్ కీతో ,  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో  నిన్న ఒప్పందం కుదు-ర్చుకున్నారు. పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన పరంగా రాష్ట్రానికి ఇది కీలకమలుపుగా  అధికారిక

ప్రకటన అభిప్రాయపడింది. ఈ సంస్థ ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ హైదరాబాద్ ఎంపిక కావడం ఆనందదాయకమని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. కాగా, ప్రారంభంలో ఈ కేంద్రం 2 వేల మందికి ఉపాధి కల్పిస్తుంది.

## రాష్ట్రంలోని చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలు ప్రదానం

రాష్ట్రంలోని చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాలు ప్రదానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఆసక్తి గల వారు వచ్చే నెల 5వ తేదీలోగా, జిల్లా చేనేత,జౌళి శాఖల కార్యాలయాల్లో దరఖాస్తులు అందచేయాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నాలుగవ స్నాతకోత్సవం




భారతీయ సంస్కృతి, ప్రాచీన విద్యకు ప్రాధాన్యం కల్పించడమే లక్ష్యంగా సంస్కృత విశ్వవిద్యాలయం పని చేస్తోందని తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.ఎస్.ఆర్.క్రిష్ణమూర్తి తెలిపారు. తిరుపతిలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నాలుగవ స్నాతకోత్సవాన్ని గురువారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవంలో 564మందికి వివిధ కోర్సుల్లో డిగ్రీ పట్టాలను అందజేస్తామని తెలిపారు.

## భారతదేశం వైద్య పర్యాటక కేంద్రం- జగత్ ప్రకాష్ నడ్డా




భారతదేశం వైద్య పర్యాటక కేంద్రంగా మారనుందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశం ప్రినేటల్, నేటల్

సంరక్షణలో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. అనంతరం న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ మాట్లాడుతూ... భారత్ లో సంస్థాగత ప్రసవాలు పెరగాయని, అలాగే వృద్ధులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందిస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు.
దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 15 వేల జన్ ఔషధి ఔషధి కేంద్రాలు పని చేస్తున్నాయని ఆరోగ్య మంత్రి జె పి నడ్డా తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల్లో మరో 10 వేల ఔషధ కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేసారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పనితీరుపై రాజ్యసభలో ఈరోజు జరిగిన చర్చ లో జె పి నడ్డా మాట్లాడుతూ... జన్ ఔషధి కేంద్రాల్లో సరసమైన ధరల్లో మందులు అందుబాటులో ఉండటంతో ఇప్పటివరకు రోగులకు 3 వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని వెల్లడించారు. ప్రభుత్వం ఆయుష్‌తో పాటు అల్లోపతిపై కూడా దృష్టి సారించిందని కేంద్రమంత్రి అన్నారు..

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

డాక్టర్ జితేంద్ర సింగ్ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు లోక్ సభను సభాపతి ఓం బిర్లా ప్రశ్నోత్తరాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సునీతా విలియమ్స్ బృందానికి శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ... భారతదేశం 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం పేరిట తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నామన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం అన్నీ సజావుగా జరిగితే 2040 నాటికి భారతీయ వ్యోమగామి చంద్రుడిపైకి చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. చంద్రయాన్-4 రెండు ప్రయోగ వాహక నౌకల ద్వారా ప్రయోగించబడుతుందని జితేంద్ర సింగ్ వివరించారు.

## దేవాదుల ప్రాజెక్ట్




దేవాదుల ప్రాజెక్ట్ మొదటి 3 దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.
దేవాదుల ప్రాజెక్ట్ మొదటి 3 దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.
ఇందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా, దేవన్నపేటలో పంప్ హౌస్ మోటర్ల స్విచ్ ఆన్ ప్రక్రియను ఆయన నిన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ పంపు హౌస్ లోని ఒక్క పైపు ద్వారా స్టేషన్

ఘనపూర్, పాలకుర్తి, జనగామ, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించవచ్చని చెప్పారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు



శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా మార్చ-బోతున్న సందర్భంలో కొత్తగా తీర్చిదిద్దుతున్న చెర్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టమని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌కు అమరజీవి పొట్టి శ్రీరాము-లు గారి పేరు పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవం-త్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి లేఖ రాశారు.

దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేసిన పొట్టి శ్రీరాములు గారి త్యాగాలను స్మరిస్తూ చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌కు వారి పేరును పెట్టాలని తెలంగాణ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ముఖ్యమంత్రి ఆ లేఖలో పేర్కొ-న్నారు.

తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు, సంస్కృతికి గర్వకారణమైన పొట్టి శ్రీరాములు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొని-యాడారు. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం వారు ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు.

సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని పోరాడిన పొట్టి శ్రీరాములు గారు చేసిన ఆమరణ నిరాహార దీక్ష వారి నిస్వార్థ త్యాగానికి, తెలుగువారికి గర్వకారణంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ఈ రైల్వే టర్మినల్ ఏర్పాటు ద్వారా తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పనలో అదనపు ప్రయోజనం చే-కూర్చిందని, తెలంగాణ రైజింగ్ దార్శనికతకు ఇదెంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ట్రిలి-యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న తమ లక్ష్య సాధనకు ఈ కొత్త రవాణా కేంద్రం ఉపయుక్తంగా చేశారంటూ రైల్వే మంత్రి గారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

తెలుగు ప్రజల కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలకు గుర్తుగా చెర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌కు వారి పేరును పెట్టి గౌరవించుకోవలసిన అవసరం ఉందని, వారి అసమాన అంకిత భావానికి నివాళిగా భావిస్తు-న్నామని అన్నారు.



మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని రైల్వే టెర్మి-నల్ స్టేషన్ పేరును మార్చాలని కోరుతున్నాం. ఈ విషయంలో మీరందించే సహకారం ఒక గొప్ప అడుగు అవుతుంది. తెలంగాణ ప్రజలు, తెలుగు మాట్లాడే ప్రజ-లందరూ దీనిని ఎంతగానో అభినందిస్తారు. మా విజ్ఞప్తి విషయంలో సానుకూలంగా స్పందిస్తారని.. ఆ లేఖలో ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో బి జె పి ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

# విశ్వావసు ఉగాది



తుమ్మూరి రాంమోహన్ రావు

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. విశ్వం వాసయతి అంటే విశ్వమునకు నివాసము కలిగించిన వాడు పరమాత్ముడు. కనుక విశ్వావసు పరమాత్ముని పండుగ. ప్రభవాది సంవత్సరాలలో 39వది. హైందవ కాలమానమైన శాలివాహన శకం క్రీస్తు శకం 78 లో ప్రారంభమైంది. వింధ్యకు దక్షిణ దిశలో ఈ భారతీయ కాలమానం పరిగణింపబడుతున్నది.శాలివాహన శకం ప్రకారం 1947 వ సంవత్సరం ఇది.

ప్రతి సంవత్సరం వసంతఋతుప్రవేశమైన చైత్రశుద్ధ ప్రతిపదనాడు తెలుగు వారికి ఉగాది పండుగ.

యుగాది ఉగాదిగా రూఢ్యరూపంలో తెలుగునాట ప్రసిద్ధ మైన తెలుగు వారి తొలి పండుగ. ఋతువుల్లో తొలి ఋతువు వసంతర్తువు. తొలి మాసం చైత్రం. చైత్ర పౌర్ణమి నాడు చిత్రానక్షత్రం వస్తుంది కనుక మాసానికి చైత్రమనే పేరు వచ్చింది. 27 నక్షత్రాలలో 12 నక్షత్రాలు పౌర్ణమి నాడు వస్తాయి కనుక ఆ మాసాలకు ఆ నక్షత్రాల పేర్లు పెట్టడం వెనుక ఉన్న కారణం.వైశాఖం లో విశాఖ, జ్యేష్ఠమాసం లో జ్యేష్ఠ ఇలా ఆయా మాసాలలో పౌర్ణమి నాడు ఆ మాసం పేరు గల నక్షత్రం రావటం మన జ్యోతిష పంచాంగాలలో గమనించవచ్చు. వసంతానికి ఆమని అనీ, మధుమాసం పలు విశేషణాలు ఉన్నాయి. ఋతువులకు రాజు వసంతుడు. వాతావరణ పరిస్థితుల ప్రకారం ఈ కాలం లో ప్రకృతి పునర్నవంగా మారుతుంది. సకల తరువులు చిగురించి పర్యావరణం హరిత శోభతో అలరారుతుంది.



మన పండుగల ప్రత్యేకత ప్రకృతి ఆరాధన. మీరు మన ఏ పండుగనైనా చూడండి. మామిడాకుల తోరణాలు, అరిటాకు భోజనాలు, బంతిపూల దండలు సర్వ సామాన్యం. ఇక ఒక్కో పండుగకు ఒక్కోరకమైన ఆ కాలం లో లభించే పూలు పండ్లు విధిగా పూజల్లో చోటు చేసుకుంటాయి.

ఉగాదికి పచ్చడి చేసుకోవటం తెలుగు వాళ్ల రివాజు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పదనం, కారం. వీటినే షడ్రుచులు అని అంటాం. ఒక్కొక్క రుచికి ఒక్కోపదార్థం సహజంగా లభ్యమయ్యేవి తీసుకొని ఇటు ఔషధంగా ,అటు జీవనశైలికి ప్రతీకగా ఉగాది పచ్చడి చేసుకొని సేవించడం ఆచారంగా చేసుకోవడంలో మన పూర్వీకుల ఆలోచన ఎంతైనా ఎన్నదగినది. చింతపండు, బెల్లం, మామిడి ముక్కలు, వేపపూత , మిరియాలు సరియైన పాళ్లలో కలిపి సేవించడం వెనుక ఆయుర్వేదం కూడా ఉంది .

(32 వ పేజీ చూడండి)

# సహాయం చెయ్యడానికి కోట్లు లక్షలు ఉండక్కరలేదు  కోట్ల విలువైన మనసుండాలి

సహాయం చెయ్యడానికి కోట్లు లక్షలు ఉండక్కరలేదు కోట్ల విలువైన మనసుండాలి. మీరు ఈ విధంగా కూడ సహాయ పడవచ్చు 1.బిస్క్యూట్ ప్యాకెట్ రెండు రూపాయల నుండి దొరుకుతాయి అలాగే జంతికలు చెక్కలు లాంటివి కిలో ల్లో కొని చిన్న చిన్న పాకెట్లు గా తయారు చేసి మీ వాహనంలో పెట్టుకుని పెట్టుకుని రోడ్డు మీద పేద పిల్లలు కనబడినప్పుడు వారికీ ఇవ్వవచ్చు

2.అలాగే ఖాళీ సీసాలు మీ ఇంట్లో ఉంటే వాటిని బాగా శుభ్రపరచి మంచి నీటితో నింపి చల్లదనం కోసం ఫ్రిడ్జ్ లో ఉంచి మీరు బయటకు వెళ్తున్నప్పుడు వాటిని అవసరమైన వారికి ఇవ్వవచ్చు.

3.రోడ్డుమీద మీరు వెళ్తున్నప్పుడు పగిలిన సీసాలు లాంటివి కనబడితే వాటిని తీసి రోడ్డు పక్కనో చెత్త బుట్టలోనో వెయ్యండి.

*4.చెప్పులు లేని వారికి చెప్పులు దానం చేయవచ్చు.

*5 పరీక్ష లేదా స్కూల్ ఫి కట్టలేని పిల్లలను ఆదుకోవచ్చు ఇంకా వారి స్కూల్ డ్రెస్ పుస్తకాలకు సహాయపడవచ్చు.

*6.చూపు లేనివారినివృద్ధులనుపిల్లలను రోడ్డు దాటించడంలో సహాయపడవచ్చు.

*7.ఒంటరిగా ఉన్న మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే మీరు మీ మొబైల్ నుండి పోలీస్ లకు పిర్యాదు చేయవచ్చు.

8.కొంత మందికి సర్జరీకి ఎంతో



పెద్ద మొత్తంలో డబ్బు అవసరం కావచ్చు. నేను అంతా సహాయం చెయ్యలేను అని అసలు ఇవ్వకుండా మానెయ్యడం కంటే ఐదు వందలు రుపాయలు నుండి ఎంతైనా సహాయం చెయ్యచ్చు *మీలా 100 మంది సహాయం చేస్తే 50000రూపాయలవుతుంది అది పెద్ద మొత్తమేగా.

*జీవితంలో సహాయం చేయడం సహకరించడం ఒక అలవాటుగా చేసుకోండి. మొదటి దానివలన మీకు సంతృప్తి రెండో దానివలన ఇరువురు లేదా అంతకంటే ఎక్కువ మందికి మేలు కలుగుతుంది.



*తరచుగా వృద్ధాశ్రమాలను అనాధ శరణాలయాలను సందర్శించండి. మీ పెళ్లిరోజు మీ మరియు కుటుంబంలోని వారి పుట్టిన రోజు వారితో కలిసి జరుపుకొండి. అప్పుడు వారికి కలిగే సంతోషం వెల కట్టలేనిది నాలుగు కాలాల పాటు ఆనందంగాబతికే అవకాశం కలుగ చేసిన వారవుతారు. మీ పిల్లలను కూడా వీటిలో బాగా స్వాములను చెయ్యండి. తద్వారా వారికి జీవితపు విలువలు నేర్పినవారవుతారు.

సేవా సంస్థ లైన రోటరీ క్లబ్ లాంటి వాటిల్లో సభ్యత్వం తీసుకోవడం ద్వారా కూడా మీరు అనేక భారీ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నట్లవుతుంది.

కనీసం కొంతమందికయినా సేవ చేసేమనే తృప్తి కలుగుతుంది.

మానవ సేవ యే మాధవ సేవ

సర్వేజన సుఖినో భవంతు

బి మల్లికార్జున దీక్షిత్
ఫ్యామిలీ కౌన్సిలర్ & కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ (9133320425)

# వాక్కు, ఆలోచనల జన్మస్థానము



సనాతన భారతీయ తాత్విక చింతనలో వాక్కు లేదా శబ్దము ఉత్పత్తిస్థానం నుండి ఆవిష్కృతమయ్యే వరకు నాలుగు గతులలో పరివర్తన చెందుతుంది. వాటినే పరా, పశ్యంతి, మధ్యమా, వైఖరులుగా చెపుతారు. సూక్ష్మాతి సూక్ష్మమైన ఆత్మగత స్వచ్ఛమైన చైతన్యంలో ఆలోచన మరియు వాక్కు .. సంకల్పం రూపంలో వెలుగుచూడడం "పరా" స్థానంగా చెప్పబడుతుంది. ఆ స్థానంలో ఆలోచనలు, శబ్దములు అభేదభావనలో ఏకాత్మగా ఉంటాయి. ఆ స్థితిలో వాటిపై ఏ విధమైన బాహ్య అంతర ప్రలోభాల ప్రభావాలు ఉండవు. ఆ స్థితిలో అది పరమాత్మతో అనుసంధానమై ఉండడం వల్ల దానిని "బ్రహ్మము"గాను "తురీయస్థితి"గాను (అంతిమం) చెపుతారు. ఋషులు తమ ఆలోచనలను ఆ స్థానంలో దర్శించ గలుగుతారు, వాటిని సంస్కరించుకోగలుగుతారు. అక్కడి నుండి నిర్గతమైన ఆలోచనలు "పశ్యంతీ" స్థానం చేరుకుంటాయి. ఇక్కడే ఆలోచనలు వాక్కుగా ఆకృతిని తీసుకోవడం ఆరంభమౌతుంది. మనోభావనల ప్రభావం వీటిపై ఉంటుంది. సంచిత కర్మల ఫలితాలకు కూడా దర్పణంగా నిలుస్తుందది. అందుకే దీనిని "కారణ"స్థానంగా భావన చేస్తారు. అదప్పుడు సూక్ష్మస్థితిలోనే ఉంటుంది. సాధకులు ఈ స్థానంలో వాటిని దర్శించి సంస్కరించుకునే అవకాశం ఉంటుంది. ఆ స్థానం నుండి వెలువడిన వాక్కు "మధ్యమ" స్థానాన్ని చేరుకుంటుంది. మేధ మరియు మనసుకు సంబంధించిన అంతస్తరం యొక్క ప్రభావానికి లోనయి ఆలోచనలను శబ్దరూపంలో ఆవిష్కరించే ప్రయత్నం జరుగుతుందిక్కడ. అవసరానుగుణమైన మార్పులకు ఆలోచనలు, ఆలోచనలననుసరించి వాక్కులు వెలుగుచూసే మూలస్థానం ఇదే. "సూక్ష్మ"రూపంలోనే అవ్యక్తంగా ఉండే మధ్యమ స్థితిలో చాలావరకు వ్యక్తులు తమలో తాము సంభాషించుకునే అంతర్ముఖులుగా నిలుస్తారు. ఆధ్యాత్మిక సాధనలో మౌనంగా ఆలోచనలను వాటి ప్రభావాన్ని గుర్తించి అవసరమైన మార్పులూ చేర్పులూ చేసుకోగలిగిన స్థానమిదే. పరిణతికై సాధనచేసే సాధకులు, ప్రాధమికస్థితిలో తమ ఆలోచనలను వాక్కులను దర్శనం చేసుకునే స్థితియిది. ఈ స్థితి నుండి వ్యక్తస్థితికి (బహిర్గతమయ్యేస్థితి) చేరేదానిని "వైఖరి"స్థానంగా చెపుతారు. ఇది ఆవిష్కృతమూ, దృశ్యమానమైనది. అంతిమంగా వెలుగుచూచే ఈ స్థితిలో వ్యక్తి భావనలు ఇతరులకు అందచేయబడతావి. ఆలోచనలు మాటల రూపంలో "స్థూల"స్థితిని చేరే సందర్భం ఇది. దీని ప్రభావం తనపైనా, ఇతరులపైనా ఉంటుంది. ఇతరులతో సంబంధ బాంధవ్యాలను ప్రభావితం చేస్తుంది. కార్యసాఫల్యతకు ఇక్కడే నాందిపడుతుంది.

నిజానికి ఈ నాలుగు స్థితులూ పరస్పరాధారితాలు మరియు పరస్పర ప్రభావితాలు. వీటి మధ్యనుండే భేదాన్ని అవగాహన చేసుకోవడం వల్ల లోతైన అంతర్దృష్టి జాగృతమై సంస్కారం ఉత్తేజితమౌతుంది. భావనలను, భాషను అవసరానుగుణంగా సవరించుకుంటూ "మధ్యమ"-స్థానం నుండి వెలువరించడం వల్ల సమాజంలో గుర్తింపును పొందడం జరిగి, విజయసాధన సులువవుతుంది. విజ్ఞతా వివేచనలు వెలుగుచూస్తూ.. చేసే ఆలోచనలోనూ పలికే వాక్కులోనూ ఉదాత్తతను ఆవిష్కరించడం కారణంగా "పశ్యంతి"స్థానంలో అంతశ్చేతనతో సంబంధాలు మెరుగుపడతాయి. అంతరంగం పరిశుద్ధమై ఆలోచనాస్థితిని దర్శించడం వల్ల పరమాత్మతో అనుసంధానింపబడిన వ్యక్తిత్వం పరిణతిని సాధించడం ద్వారా "పరా"స్థానంలో వాటిని దర్శించ గలుగుతారు. దీనివల్ల భౌతిక జీవనంలో ప్రగతి లేదా ప్రేయస్సు ఆధ్యాత్మిక జీవితంలో సుగతి

లేదా శ్రేయస్సు లభిస్తాయి. స్థూల సూక్ష్మ కారణ తురీయావస్థలుగా చెప్పబడే వైఖరి, మధ్యమ, పశ్యంతీ, పరాస్థానాలు ఆలోచనలు వాక్కుల ఆవిష్కరణకు, భావోద్వేగాలను, మేదను సమన్వయం చేసుకుంటూ వాటి సంస్కరణకు, కార్యకారణ సంబంధాన్ని దర్శిస్తూ సమతను సాధించుకునే విధానానికి, వాటి ఉత్పత్తి స్థానాలలో అవసరమైన పరిణామ క్రమతకు ప్రేరణలుగా నిలుస్తాయి. జపధ్యాన సాధనల ద్వారా వైఖరి నుండి పరాస్థానాన్ని చేరేందుకు, తద్వారా అనంతమైన భగవత్ చైతన్యంతో అనుసంధానమయ్యేందుకు ఈ నాలుగు స్థానాలపై అవగాహనను పెంచుకోవడం అవసరమౌతుంది.

ఈ పరాపశ్యంతి మధ్యమ వైఖరీ స్థానాలను నాయకత్వ లక్షణాలకు అన్వయించుకుంటే.. సరైన అవగాహన ఉత్తమ నాయకత్వ నిర్మాణంలోనూ ఇవి ఉపయుక్తమౌతాయి. వ్యూహాత్మకమైన నాయకత్వం పరా పశ్యంతి స్థానాలనుండి ఆవిష్కృతమౌతుంది. వ్యూహాత్మకమైన నాయకత్వ ఆలోచనలు, భావవ్యక్తీకరణ, అనుయాయులను పరివర్తన చేయగలిగిన ప్రవర్తనకు ఆ స్థానాలు ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆలోచిస్తూ "ఏది, ఎందుకు" అవసరమో గ్రహిస్తూ, వివిధ దృష్టికోణాలలో సమస్యలను దర్శిస్తూ, లోతైన వివృతమైన విధానంలో సమస్యలను విచారిస్తూ.. ఉన్నతస్థాయిలో సమున్నత విధానాలను ఆవిష్కరించడం మరియు సమున్నతమైన విలువలను జీవితంలో పాటించడం, ఇతరులతో సత్సంబంధాలు నెలకొల్పుకోవడం, మార్కెట్ స్వరూపస్వభావాలను గుర్తించడం, ఉదాత్తమైన లక్ష్యాలను ఛేదించడం.. వైఖరి నుండి పరాస్థానాన్ని చేరిన నాయకులకు సాధ్యపడుతుంది. అయితే ఆ వ్యూహాలను "ఎలా" సాకారం చేసుకోవాలో, కొంగ్రొత్త ఆలోచనలతో ముందుకుపోవడం ఎలాగో.. ఎవరికి ఎలాంటి బాధ్యతలను అప్పగించాలో, సమున్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడం ఎలాగో తెలిసి ప్రభావవంతమైన, దర్శనీయమైన ఫలితాలను రాబట్టుకునే నాయకత్వం మధ్యమ వైఖరి స్థానాలనుండి ఆవిష్కృతమౌతుంది. ఈ నాలుగుస్థానాల ప్రయోజనాన్ని, వాటి పనివిధానాన్ని అవగాహన చేసుకొని సాధన చేయగలిగిన వ్యక్తులు పరిణత చిత్తులై భౌతిక జీవితంలోనూ, ఆధ్యాత్మిక జీవితంలోనూ ఉన్నత శిఖరాలను చేరుకుంటారు.

ఈ పరాపశ్యంతి మధ్యమ వైఖరీ స్థానాలను వ్యాపారరంగానికి అన్వయించుకుంటే... పరా లేదా తురీయ స్థాయిలో సమున్నతమైన వ్యాపార క్షేత్రాలను గుర్తించి ఫలితాలను దర్శించగలిగిన స్థితిగా చెప్పుకోవచ్చు. సృజనాత్మకతకు మరియు పరిశోధనలకు ప్రేరణ నివ్వడం, వైవిధ్య భరిత రంగాలలో ప్రవేశించి నాణ్యమైన ఉత్పత్తులను సాధించడం.. పెంచడం లాంటివి చేస్తారు. సాధారణంగా ఎవరూ దర్శించ సాహసించని అవకాశాలను, రంగాలను దర్శించడం.. అత్యున్నత శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి అవకాశాలను సాకారం చేసుకోవడం, ఊహించని విజయాలను చేజిక్కించుకునే వ్యూహాలతో ముందుకు సాగడం, సృజనశీలత, ఉత్తమనైపుణ్యం కలిగిన వ్యక్తులను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించి, ప్రేరణనిచ్చి ఫలితాల పరిమితులను చెరిపివేసి సంపదను సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా నిలుస్తారు. పశ్యంతి లేదా కారణ స్థాయిలో వ్యాపార అభివృద్ధికి అవసరమైన వ్యూహాలను ఆలోచించడం వాటిని సాకారం చేసుకునే విధానానికి రూపకల్పన చేసుకోవడం, మార్కెట్ నధ్యయనం చేస్తూ లోతుపాతులను అవగాహన చేసుకోవడం, ప్రభావవంతమైన వ్యూహాలను రచించడమే కాక వాటిని ప్రతిభావంతంగా అమలుపరచడం జరుగుతుంది. మధ్యమ లేదా సూక్ష్మ స్థాయిలో అనుచరుల శక్తిసామర్థ్యాలను సరిగా వినియోగించుకోవడం, వినియోగదారులతో దీర్ఘకాలికమైన, పటిష్టమైన సంబంధ బాంధవ్యాలను నెలకొల్పుకునే విధానాన్ని అనువదిస్తారు.. చివరగా.. వైఖరి లేదా స్థూల స్థాయిలో భౌతికమైన వనరులను వసతులను ఏర్పరుచుకోవడం, ఉద్యోగుల ఎంపిక, వారికి సరైన శిక్షణను అందించడం.. సంస్థకు గుర్తింపుతో పాటుగా ఆస్తిపాస్తు-

లను ఏర్పరచడం చేస్తారు. వ్యాపారం ఒక స్థితినుండి లేదా ఒకస్థాయి నుండి మరొక స్థితికి లేదా స్థాయికి చేరడం, అమ్మకాలు పెరగడమే కాక ఆదాయం పెరగడం కూడా అవసరం. వైఖరి స్థితిలో ఉండే వ్యాపారవేత్త పరాస్థానానికి చేరడం పరిణామక్రమంగా చెప్పుకోవచ్చు. ఈ నాలుగు స్థాయిలను గుర్తించడం.. అనేది వాటి మధ్య ఉండే పరస్పర సంబంధాలను ప్రభావితం చేసే విధానంగాను, వ్యూహాలుగానూ అభ్యుదయంగానూ చెప్పుకోవచ్చు.

నిజానికి పరాపశ్యంతి మధ్యమ వైఖరి అనబడే స్థానాలు ఆలోచన, వాక్కునకు జన్మస్థానాలుగా చెప్పబడ్డాయి. కాని వాటిని వివిధ స్థాయిలలో నిత్యజీవితంలో ఉపయోగించి ఎలాంటి ఫలితాలను పొందవచ్చునో ఒక ఆలోచన మీ ముందు ఉంచుతున్నాను.

పాలకుర్తి రామమూర్తి

---

## విశ్వావసు ఉగాది

(28 వ పేజీ తరువాయి)

ఇల్లు దులుపుకోవడం, ఇల్లలికి ముగ్గులు వేయడం, ఇల్లంతా శుభ్రం చేసుకోవడానికి ఒక ఆచారం . ఏదీ లేకుంటే బద్ధకించి వాయిదాలు వేస్తాం కనుక మన వాళ్లు బాగా ఆలోచించి ప్రతి నెలలో ఏదో ఒక పండుగ పబ్బం జరుపుకోవటానికి వీలు కల్పించారు. ఉగాది నాడు ఊళ్లో ఉన్న దేవాలయం లో పంచాంగ శ్రవణం చేయడం కూడా ఒక ఆచారంగా వస్తున్నది.కాలానుగుణంగా కొన్ని మార్పులు సహజం. ఇప్పుడు ఇళ్లల్లో టీవీ ముందు కూచొని పంచాంగ శ్రవణం చేస్తున్నారు. పంచాంగం అంటే తిథి వార నక్షత్ర యోగ కరణాలు అని మనకు తెలియని విషయం కాదు. 15 తిథులు పాడ్యమి మొదలు కొని పున్నమి, ఆమావాస్యల వరకు నెలలో రెండుసార్లు శుక్లపక్షంలో, కృష్ణపక్షంలో వస్తే, ఆది, సోమ, మంగళ,బుధ, గురు, శుక్ర, శని ఏడు రోజులు మెలుకువ నాలుగు సార్లు వస్తాయి. ఇక నక్షత్రాలు 27 రోజుకొకటి చొప్పున, అలాగే యోగాలు 27 రోజుకొక్కటి వస్తాయి.

ఇక కరణాలు 11 చొప్పున మారుతుంటాయి. అయితే తిథుల సంపదలకి సూచకంగా , వారము ఆయుః ప్రమాణ సూచకంగా ,నక్షత్రాలు పాపహరణ సూచకంగా, యోగం రోగనివారణ సూచకంగా ,కర్ణం కార్య సిద్ధి సూచకం గా పంచాంగ కర్తలు నిర్ణయించారు. ఒక మనిషి ఏ పని ఎప్పుడు చెయ్యాలి అనేది పంచాంగం ద్వారా తెలుసుకునే వీలుంది. ఇవన్నీ ఖగోళం గిరహసంచారాన్ని బట్టి వాటి ప్రభావాలను బట్టి , వైయక్తిక సామాజిక దృష్టితో లోక క్షేమం కోసం మన పూర్వఋుషులు పరిశీలనతో మనకందించిన విజ్ఞాన విషయాలు.

అలాగే మన వంటలు కూడా వాతావరణ పరిస్థితుల కనుగుణంగా ఆయుర్వేద పరంగా ఆరోగ్యం కలిగించేవే నిర్దేశించారు.

ముఖ్యంగా మన తెలుగు వంటకాలకు ఒక ప్రత్యేకత ఉంది.ఒక్కో పండుగకు ఒక్కోరకమైన వంటలు పిండి వంటలు చేసుకోవడం మనకు తెలియని విషయం కాదు. అన్నిటికంటే ముఖ్యం ఇంటివాళ్లు ఒక్క చోట చేరటం, అలాగే ఊరివాళ్లు ఒక్కచోట చేరడం వంటి సామాజిక ఏకత్రితను సూచిస్తుంది. అందరూ కలసి మెలసి ఉండటమనేది పండుగలు చెప్పక చెప్పే నియమం. చివరగా మన పండుగలు పరిశీలనగా గమనిస్తే అన్ని వృత్తుల వారి జీవనోపాధి లక్ష్యం కూడా కనిపిస్తుంది.

ఇవి అందరకీ తెలిసిన విషయాలే అయినా పండుగ పూట మరోసారి గుర్తు చేసుకుందాం అనిపించింది. అందరికీ విశ్వావసు నామసంవత్సర శుభాకాంక్షలు.

# ఉదయార్చన



తొలి సూర్య కిరణాలు పుడమిపై వాలి
పూల గుండెల మీద ఊయలూగంగా గంగాయము-
నలు రెండు నిండుగను
దాహార్తి తీర్చగా పరుగులెత్తంగా
చల్ల చల్లని మంచు శిఖరాలు తాకిన
పిల్ల గాలులు పల్లెపట్టుచేరంగా
తల్లిపాలను తాగి బుల్లి తువ్వాయులు
ఉత్సాహ ముప్పంగ గంతులేయంగా
పసి బిడ్డలను నిద్ర పుచ్చిన పడతులు
తెల్లవారుజామున వెన్న చిలుకంగా
ఉదయమే లేచినా కన్యకామణులు రంగురంగుల
రంగు రంగులేయంగా
రంగా రంగా రంగా శ్రీరంగ యనుచు
సాతాని జీయర్లుస్మరణ చేయంగా
నగర సంకీర్తనలు చేయుచున్నట్టి
భక్తుల హృదయాలు పొంగిపోవంగా
ఓంకార నాదాలు గాలిలో తేలి ఆకాశమంతటిని
ఆక్రమించంగా
శుక పికంబులు పరమ భక్తితో స్వామిని
కిలకిలారవములతో మేలుకొలుపంగా
మై మరచిపోయిన మహనీయులందరూ
స్వామి లీలలు తలచి ఆనందమంద
లోకమే నర్తించెను
దేవాది దేవునకు కైమోడ్చెను
హృదయమే ఉప్పొంగెను శ్రీవారి పదములను తల-
దాల్చెను

- ఉగాది శుభాకాంక్షల తో మీ భువనచంద్ర

# బ్రహ్మఖండం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.

ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.

ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.

పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

19. వ. అధ్యాయం

లక్ష్మణ తీర్థ ప్రశంస.

రామ తీర్థంలో స్నానం చేసాక లక్ష్మణ తీర్థానికి వెళ్ళాలి.ఈ తీర్థాన్ని సేవిస్తే పునర్జన్మ ఉండదు. ముక్తి లభిస్తుంది. గుణవంతుడైన కుమారుడు జన్మిస్తాడు. లక్ష్మణుడు ప్రతిష్ఠించిన లక్ష్మణేశ్వరుని అర్చించిన వారికి దరిద్రంపోయి, సంసారబంధాలనుండి విముక్తిలభిస్తుంది." పూర్వం బలరాముడు లక్ష్మణేశ్వరుని అర్చించి, బ్రహ్మహత్యాదోషం నుండి ఏ విధంగా విముక్తి పొందాడో వివరిస్తాను శ్రద్ధగా వినండి" అని సూతుడు శౌనకాది మహర్షులకు ఈ విధంగా చెప్పాడు.




మహాభారత యుద్ధం సమయంలో ఎవరి పక్షం వహిస్తే, ఎవరికి కోపం వస్తుందో అని బలరాముడు, తీర్థ యాత్రలకు బయలుదేరాడు. ప్రభాస తీర్థం, సరస్వతీనది, బిందు తీర్థం, బ్రహ్మ తీర్థం, గంగ, యమున, సింధు, శతద్రు, సుదర్శనం దర్శించుకొని, యథావిధిగా స్నానాదులు, పిండ ప్రదానాలు సమమర్పించుకొని, నైమి శారణ్యం చేరుకున్నాడు.

బలరాముని చూసి, మహర్షులు అందరు వచ్చి, ఆయనకు స్వాగతం పలికి , కందమూలాలు సమర్పించి, ఉచితాసనంపై కూర్చొ పెట్టారు. సూతగద్దెపై కూర్చున్న సూతుడు బలరాముని చూసి లేవ లేదు, నమస్కరించ లేదు. బలరాముడు సూతుడు అవమానించినట్లు భావించి, కోపంతో అతని చేతిలో ఉన్న ముసలంతో కొట్టాడు." బలరామా! సూతునికి బ్రహ్మాసనాన్ని మేమే ఇచ్చాం. అక్షయమైన ఆయుష్ ఇచ్చాము. ఈ రోజు నీవు బ్రహ్మహత్య చేసావు. ప్రాయశ్చిత్తం చేసుకో. " అని మునీశ్వరులు ఆదేశించారు. " మహర్షులారా! మీరు వరం ఇచ్చినట్లుగా ఇతని శరీరం నుండి. దీర్ఘాయువు, సర్వజ్ఞుడు అయిన కుమారుడు జన్మించి , మీకు పురాణం చెబుతాడు.

నేను చేసిన పాపానికి ఏవిధంగా ప్రాయశ్చిత్తం చేసుకోవాలో చెప్పండి " అని బలరాముడుప్రార్థించాడు.

" బలరామా! ఇల్వుని కుమారుడైన బల్వుడు అను రాక్షసుడు ఉన్నాడు . . అతడు మా యాగాలను భగ్నం చేస్తున్నాడు . అతన్ని ఇప్పుడు సంహరించు. దాని వలన నీవు మమ్ములను సేవించినట్లు అవుతుంది. ఒక సంవత్సరం అన్ని తీర్థాలలో స్నానం చేయి. బ్రహ్మహత్యా పాపం శాంతిస్తుంది" అని మహర్షులు చెప్పారు.

మహర్షులు యజ్ఞం ప్రారంభించారు. రాక్షసులు  రక్త వర్షాన్ని కురిపించారు. పెద్ద సుడిగాలి, హోరున వర్షాన్ని బల్వుడు కురిపించాడు. బలరాముడు నాగలితో వాడిని లాగి, రోకలితో కొట్టి చంపాడు. బల్వుడు నేలపై పడిపోయాడు. మహర్షులు ఆనందంతో బలరాముని అభిషేకించి, వైజయంతి మాలను ఇచ్చారు.బలరాముడు మునీశ్వరుల ఆజ్ఞతీసుకొని తీర్థ యాత్రలకు బయలు దేరాడు. ఒక సంవత్సరంలో తీర్థయాత్ర పూర్తి చేసుకొని తన నగరానికి బయలు దేరాడు. బ్రహ్మహత్య బలరాముని వెంటాడుతూనే ఉంది.

" బలరామా! నీ తీర్థ యాత్రల వలన బ్రహ్మహత్యా దోషం పూర్తిగా పోలేదు." అని ఆకాశ వాణి చెప్పింది. బలరాముడు ఆశ్చర్యపోయి. నైమిశారణ్యం వెళ్ళి జరిగినదంతా చెప్పాడు. రాజా! గంధమాదన పర్వతం దగ్గర రామసేతువు ఉంది, అక్కడ లక్ష్మణ తీర్థం ఉంది. అక్కడ లక్ష్మణుడు ప్రతిష్ఠించిన లక్ష్మణేశ్వరం ఉంది. నీవు అక్కడకు వెళ్ళి, లక్ష్మణేశ్వరుని సేవించి, లక్ష్మణ తీర్థంలో స్నానం చేయి, మిగిలిన బ్రహ్మహత్యా దోషం పోతుంది" అని మహర్షులు చెప్పారు.ఈ తీర్థం పుణ్యమైనది, పవిత్రమైనది, పాపాలను నశింప చేస్తుంది. ముక్తిని పొందుతారు.

స్కాంద పురాణంలోని బ్రహ్మ ఖండంలో సేతు మహాత్మ్యంలో "లక్ష్మణ తీర్థ ప్రశంస" అను పంతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

# హితోపదేశం

ఎలక్ట్రాన్



ఉదయం పది కావొచ్చింది. సరస్వతి సాంకేతిక కళాశాల అధ్యక్షోపన్యాసకురాలు సుభాషిణి
ఉదయం పది కావొచ్చింది. సరస్వతి సాంకేతిక కళాశాల అధ్యక్షోపన్యాసకురాలు సుభాషిణి తన ముందున్న కంప్యూటర్లో ఏవో వివరాలు చూస్తున్న సమయంలో, గదిలోకి అడుగుబెట్టిన రామశాస్త్రిని చూసింది.

"శాస్త్రిగారూ, ఏమిటిలావచ్చారు? రండి, కూర్చోండి. ఏదైనా సమస్య కానీ వచ్చిందా? క్లాసులన్నీ సక్రమంగా జరుగుతున్నాయి కదా? పరీక్షలు నెల లోపుగానే వచ్చేస్తున్నాయి. విద్యార్థుల హాజరీ సంతృప్తికరంగానే ఉందికదా?" సుభాషిణి పలకరింపుగా ప్రశ్నలు గుమ్మరించింది.

"నాలుగో సంవత్సరపు సాంకేతిక రసాయనవిజ్ఞానపు విద్యార్థి రామానందు పది రోజులుగా కాలేజీకి రావటల్లేదు. కుర్రవాడు చాలా సౌమ్యుడు, తెలివితేటలు కలవాడు. విభాగాధిపతి కోదండంగారి దృష్టికి తీసుకువెళ్ళాను. 'నాకేమీ సెలవుచీటీ పెట్టలేదు. కనీసం కలుసుకొని నోటిమాటగానైనా చెప్పలేదు. ఈ వారం నేను తీసుకొన్నవి రెండే క్లాసులు. అతను క్లాసులో లేడన్న సంగతి నేను గమనించలేదు. పరీక్షలు దగ్గరపడ్డాయన్న ఇంగిత జ్ఞానం వాళ్ళకుండాలి కానీ మనమెంతవరకూ కాపలా కాయగలం? నేను క్లాసులో ఇతర విద్యార్థులని అడిగి చూస్తాను, మీరూ ఆరాలు తియ్యండి,' అని కొద్దిపాటి కోపం వ్యక్తం చేశారు. ఎందుకైనా మంచిదని రామానందు విషయం మీతో చెప్పడానికి వచ్చాను," అన్నాడు రామశాస్త్రి.

ఇక్కడ రామశాస్త్రిగారిని గురించి కొన్ని వివరాలు చెప్పాల్సిన అవసరముంది. ఆయన వాస్తవానికి ఆ ప్రాంగణనిర్మాణానికి పూర్వమున్న ఖాళీ స్థలంలో ఒకానొకప్పుడుండే పంచాయితీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. ఒక ప్రముఖ సాంకేతికవిద్యాసంస్థ నగర పొలిమేరలకావలగా ఉన్న ఏభై ఎకరాల మెరకస్థలాన్ని కొని ఈ సాంకేతిక కళాశాల నిర్మాణం కావించడం జరిగింది. ఆ స్థలంలోనే ఉన్న ప్రాథమిక పాఠశాలని మరో దగ్గరి స్థలంలో నిర్మించి, సంస్థ పంచాయితీకి అప్పగించింది. సరిగా ఆసమయంలోనే పదవీవిరమణ చేసిన రామశాస్త్రిగారిని సాంకేతికకళాశాల యాజమాన్యం, కళాశాల నిర్మాణదశల్ని పర్యవేక్షించమని నియుక్తుణ్ణి చేసింది.

ప్రాంగణం నైరుతి మూల బరువుకోసం అన్ని సదుపాయాలూ గల ఒక చిన్న ఇంటిని నిర్మించి, శాస్త్రిగారిని అందులో ఉండమని



చెప్పి, కాలేజీ నిత్యవ్యవహారాలలో అధ్యక్షోపన్యాసులవారికి సహకరిస్తూ ఉండమని అర్థిస్తూ, ఒక శాశ్వత పదవిలో నియమించింది. అయిదోతరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పిన రామశాస్త్రికి సాంకేతిక కళాశాల విద్యార్థులనే కాక, అతి విద్యావంతులైన ఉపన్యాసకుల నాడి కూడా గ్రహించే సామర్థ్యం అలవడింది. అయితే ఈ సామర్థ్యాన్ని ఆయన బహిర్గతం చేయక, రాజకీయం చేయక, కేవలం తరగతి గదుల్ని, కాలేజీ ప్రాంగణాన్ని శుభ్రపరిచే కార్మికులను పర్యవేక్షిస్తూ, కిటికీలలోంచి దూకి తరగతులు ఎగ్గొట్టే వారినీ, విద్యార్థినులను వెకిలిచేష్టలతో విసిగించేవారినీ నవ్వుతూ పలకరించి సుద్దులు చెప్పేవాడు.

ఉపన్యాసకులకు అవసరమైన పనులలో సహాయకారిగా ఉండేవాడు. కళాశాల యాజమాన్యానికి, అడిగినప్పుడు లౌక్యంగా సముచితమైన సలహాలిచ్చేవాడు. అడగనప్పుడు మట్టుకు పరిస్థితులను గురించి అన్యాపదేశంగా హెచ్చరించేవాడు.

రామశాస్త్రి చెప్పిన సంగతి విని, సుభాషిణి తన ముందున్న పరికలన సాధనంలో రామానంద వివరాలు చూసింది."ఇతగాడు గత అన్ని అర్థసంవత్సర పరీక్షల్లోనూ 10+గా వచ్చాడు. నేనీ కళాశాలలో చేరి నెలరోజులే అయిందని మీకు తెలుసు. నాకింకా ఇక్కడి ఉపన్యాసకవర్గంతోకానీ, ఈ విద్యార్థిలోకంతో కానీ పూర్తి పరిచయం కాలేదు. వారందరూ నన్ను అంచనాలు వేస్తున్నారన్న ఓ భావన కలుగుతోంది. పైనుంచి తీసుకువచ్చి ననిక్కడ వేయడంతో ముఖ్యోపన్యాసకులకు కొంత కినుకగానే ఉండొచ్చు," అంది సుభాషిణి.

"అది సహజమేనండమ్మా! ఏ సంస్థలోనైనా అధికారులు బదిలీలమీద ఇతర పట్టణాలకి వెళ్ళినప్పుడు, అంతర్లీనంగా కొన్ని బలపరీక్షలు జరుగుతోనే ఉంటాయి. సాధ్యమైనంతవరకూ నవ్వుతూ, హేతుపూర్వకంగా గెలవాలికాని, అధికారంతో గెలవాలని చూస్తే తక్షణ ఫలితాలేకాని శాశ్వత పరిష్కారాలుండవు. నేను కేవలం రామానంద విషయం చెప్పడానికి వచ్చాను. అతని ఇంటికిపోయి నేను కనుక్కోవడం వేరు, మీరే స్వయంగా వెళ్ళి పలకరిస్తే అది వేరు."

సుభాషిణి వెంటనే ఆయన మాటల్లోని అంతరార్థం గ్రహించింది. "అయితే ఓ పని చేద్దాం శాస్త్రిగారూ. అన్వయభౌతికశాస్త్రపు విభాగాధిపతి చలమయ్యగారీరోజు సెలవుపెట్టారు. మధ్యాహ్నం మొదటి గంటలో ఆయన తరగతి నేను తీసుకోవాలి. అవగానే, మీరూ నేనూ నా కారులో రామానంద ఇంటికి వెళ్ళి సంగతి తెలుసుకొని వద్దాం. సరేనా?" అంది. రామశాస్త్రి తలూపి, గది వదిలి బయటకు కదిలాడు.

రామానంద చిరునామా రికార్డులద్వారా తెలుసు కాబట్టి, ఆ యిల్లు చేరి సుభాషిణి కారాపింది. రామశాస్త్రి కారు దిగాడు. అప్పుడే యింటి పెద్దగేటుకి పక్కగా ఉన్న ఓ చిన్న గేటు తెరుచుకొని బయటకు వస్తున్న ఓ నడివయస్కురాలిని ఆపి, రామానంద ఇంట ఉన్నాడా అని ప్రశ్నించాడు.

"రామూ పదిరోజులనుంచి ఇంటికి రాలేదు. 'పరీక్షలు దగ్గర పడ్తున్నాయికదాని ఏ స్నేహితుడితోనో కలిసి చదువు మొదలు పెట్టి ఉంటాడనీ, ఆ మాత్రం మాట చెబితే తను కాదంటానా,' అని వాళ్ళమ్మగారు విసుక్కుందే తప్ప ఇతరత్రా ఏమీ చెప్పలేదు. రామూ అమ్మమ్మ వీరితోనే ఉంటుంది. ఆవిడ మరిన్ని వెటకారపు మాటలు అన్నది కానీ, ఇంటికి రాని మనవడు రామూ గురించి ఏమాత్రపు ఆరాటమూ చూపించ లేదు. ఎక్కడికి వెళ్లాడోనన్న బెంగ నాకు తప్ప వారికి లేనే లేదు,"అందామె.

"ఇంతకీ మీరెవరు?" రామశాస్త్రి మర్యాదాగా అడిగాడు.

"నేను వీరింట వంట చేస్తాను. అలాగని శాశ్వతంగా కాదు. ఉదయమే వచ్చి మధ్యాహ్నపు వంట, సాయంకాలపు సమయాల్లో వచ్చి రాత్రికని వంటా చేసి వెళ్లిపోతూంటాను. ఇలా ముగ్గురిళ్లలో చేస్తున్నాను."

"రామానంద కాలేజీకి కూడా రావటల్లేదు. ఏమైందో కనుక్కోవడానికి వచ్చాం. కారులో కూర్చున్నవారు ఇంజనీరింగి కాలేజీ ప్రిన్సిపాల్ గారు. రామానంద తల్లిదండ్రులతో మాట్లాడాలని వచ్చారు." అన్నాడు రామశాస్త్రి.



ఆవిడ కారులోకి తొంగి చూసి సుభాషిణికి నమస్కారం చేసింది. "అంటున్నానని కాదు కాని, రాము తల్లి మంచీ మర్యాద తెలిసిన మనిషి కాదు. మీరు కారుని కొంచెం దూరంగా నడిపి, ఆ కనబడే పెద్ద వేపచెట్టు నీడలో ఆపండి. నేనక్కడికి వచ్చి నాకు తెలిసిన సంగతి చెబ్తాను.

ఆవిడగారు ఏ కిటికీలోంచో నన్ను చూస్తే, రేపు ఉదయం ఆరాలు తీసి ప్రాణాలు తీస్తుంది," అని ముందుకు కదిలింది. రామశాస్త్రి ఆమెను వెంబడించాడు. సుభాషిణి ముందుకు పోయి కారాపి, ఫ్రంట్ డోర్ తెరిచింది. రామశాస్త్రీ, వంటావిడా అక్కడికి చేరగానే,"అమ్మా మీరొచ్చి ఇలా కారులో కూర్చోండి. రామశాస్త్రిగారూ మీరు వెనక కూర్చోండి," అంది.

వంటావిడ కాస్త సందేహిస్తోనే కారెక్కి సుభాషిణి పక్కన కూర్చుంది. రామశాస్త్రి వెనక కూర్చున్నాడు. "మీ పేరేమిటమ్మా? మీరిప్పుడింకా ఎవరింటికైనా వంటకి వెళ్లాలా?"సుభాషిణి ప్రశ్నించింది.

"నా పేరు వేదమ్మ. మరో ఇద్దరిళ్ళకు వెళ్లాల్సి ఉన్నా, వారు కుటుంబాలతో సహా తిరుపతి యాత్రకని నిన్న వెళ్లారు. నాలుగైదు రోజులు తర్వాత కానీ రారు."

"ఆ పక్షంలో మిమ్మల్ని మా కాలేజీకి తీసుకువెడ్తాను. నా గదిలో కూర్చుని తీరుబడిగా మాట్లాడుకొందాం," అని, సుభాషిణి కారుని కాస్త వేగంగా నడిపి పది నిముషాల్లో కాలేజీ చేరింది.

కారు నడుస్తోన్నప్పుడు వేదమ్మ కాస్త భయపడ్డా కాలేజీ ప్రాంగణంలో ప్రవేశించేసరికి తెరిపిన పడింది. సుభాషిణి వేదమ్మని నేరుగా తనగదిలోకి తీసుకుపోయి కూర్చోబెట్టింది. గది వదిలి వెళ్లబోయిన రామశాస్త్రిని కూడా కూర్చోమంది. "కాఫీ, టీలలో ఏది తీసుకొంటారు?" సుభాషిణి అడిగింది.

"కాఫీ తెప్పించండి," అంది వేదమ్మ జంకు లేకుండా. రామశాస్త్రి తన సెల్ తీసి క్యాంటీన్ కి ఫోన్ చేశాడు. అయిదు నిముషాల తర్వాత వచ్చిన కాఫీని ముగ్గురూ తాగిన తర్వాత వేదమ్మగొంతు సవరించుకొని, రామానందు ఇంటిసంగతులు చెప్పింది.

-రామానంద్ తండ్రి మాధవమూర్తి అక్కడికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్యూమినం ఫ్యాక్టరీలో ఇంజనీరుగా పనిచేసేవాడు. స్వతహాగా ఆస్తిపరుడు కూడా. తనకు పిత్రార్జితంగా వచ్చిన 20 ఎకరాల భూమిని సమర్ధవంతంగా సాగు చేసి, మరో పదెకరాల మాగాణి భూమి కొన్నాడు. మాధవమూర్తికి ముగ్గురు సోదరీ మణులు. నాలుగేళ్లక్రితం రామానందు నాయనమ్మ కాలధర్మం చేసింది. బంధువులందరూ వచ్చారు. రామానందు ముగ్గురు మేనత్తలు భర్తలతో సహా వచ్చారు. 12 వ రోజు కార్యక్రమాలు పూర్తయినతర్వాత మాధవమూర్తి తన ముగ్గురు సోదరీమణులను రిజిస్ట్రార్ ఆఫీసుకు తీసుకుపోయి ఒక్కొక్కరి పేరిటా ఆరేసి ఎకరాలు రిజిస్ట్రీ చేయించేశాడు. అందరి అంగీకారంతోనూ మిగిలిన రెం-

డెకరాల్నీ వేణుగోపాలస్వామి ఆలయానికి ధారాదత్తం చేసి, స్వార్జితాన్ని తనవద్దే ఉంచుకొన్నాడు. రామానందు తల్లికి యిది నచ్చలేదు. అతని అమ్మమ్మ కూతురి నసకు ఆజ్యం పోసింది. రామానందు తల్లి ముగ్గురు ఆడపడుచుల్నీ వ్యంగ్యాస్త్రాలతో అవమానపరిచి పంపింది.

రాను రానూ రామానంద్ తల్లిదండ్రులమధ్య భేదాభిప్రాయాలు తీవ్రమైన స్థితికి చేరుకొన్నాయి. రామానందుకి తల్లిదండ్రులకు మధ్య జరిగే శీతలయుద్ధం గురించి కొద్దికొద్దిగా తెలియసాగింది. ఉన్నట్టుండి రెండేళ్లక్రితం తనకు జీవితం మీద విరక్తి పుట్టి సన్యాసం తీసుకొంటున్నానని ఓ ఉత్తరం రాసి పడేసి మాధవమూర్తి ఇల్లు వదిలాడు.రామానంద్ యింట్లో నిర్లిప్తంగా, ముభావంగా ఉంటాడు. కాలేజీ లేని సమయాల్లో ఎక్కువగా మేడమీది తనగదిలో చదువులో నిమగ్నమై ఉంటాడు.-

సుభాషిణి వేదమ్మ చెప్పినదంతా విని ధన్యవాదాలు చెప్పి, తన కారులో ఆమెను ఆమె అద్దెకుంటున్న ఇంటి ముందు దింపి, అక్కణ్ణుంచి రామశాస్త్రితో సహా వెళ్ళి పోలీసు స్టేషన్ లో రిపోర్ట్ చేద్దామని నగరం వైపు కారు నడిపింది. స్టార్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ దాటివెడ్తూండగా గేటుబయట దిక్కులు చూస్తూ నిల్చున్న రామానంద్ ని రామశాస్త్రి చూశాడు. సుభాషిణి కంగారు పడకుండా, రామశాస్త్రి నెమ్మదిగా కారాపమని చెప్పాడు. సుభాషిణి రోడ్డువారగా తీసుకువెళ్లి కారాపింది.

"హాస్పిటల్ గేటుబయట రామానందు నిల్చుని కనబడ్డాడు. మీరిక్కడే ఉండండి. నేను విషయం కనుక్కుని వస్తాను," అని రామశాస్త్రి కారు దిగి రామానందుని కలుసుకొన్నాడు.

అయిదు నిముషాలు పోయినతర్వాత వచ్చి, "విషయం క్లుప్తంగా చెప్పాలంటే రామానంద్ తండ్రి ఈ హాస్పిటల్లో రెండుగంటల క్రితం ఆఖరి శ్వాస పీల్చాడట. గత పదిరోజులుగా తాను తండ్రి పక్కనే ఉన్నాడట. ఈ ఊళ్లోనే ఉంటున్న తన చిన్ననాటి పదోతరగతి స్నేహితుడు అండగా ఉన్నాడట. రేపటి ఉదయం వరకూ తన తండ్రి దేహాన్ని మార్చ్యురీలో ఉంచమని అడిగాడట.

వారదే పని చేశారట. మీరొక్కసారి రామానందు ని పలకరించి వెళ్లిపొండి. నేనిక్కడ రామానందుకి సహకరిస్తూ ఉండిపోతాను. ఈ హాస్పిటల్లోని ఇద్దరు ముగ్గురు డాక్టర్లు నా శిష్యులే. వారితో మాట్లాడి ఏర్పాట్లు చేస్తాను. ఈ ఊరిలో నా చెల్లెలు ఉంది. రామానందు నాతో ఉంటాడు," అన్నాడు.

సుభాషిణి కారు దిగి, రోడ్డు దాటి రామానందుని ఊరడించి వెళ్లింది.

ఆమె వెళ్ళిన కొద్దిసేపట్లో రామానంద్ స్నేహితుడు క్రిష్ణ వచ్చాడు. రామశాస్త్రి వెంటనే హాస్పిటల్ నుంచి మాధవమూర్తి మరణ ధృవ పత్రాన్ని సేకరించాడు. ఇద్దర్నీ దగ్గర్లోనే ఉన్న హోటల్ కి తీసుకుపోయి బలవంతంగా టిఫిన్ తినిపించాడు. తర్వాత ఇద్దర్నీ తన చెల్లెలు ఇంటికి తీసుకుపోయి కొద్దిపాటి సదుపాయాలున్న ఓ పక్క గదిలో సేద తీర్చాడు. రామానందు కుదుటబడ్డ తర్వాత రామశాస్త్రి వివరాలు తెలుసు కొన్నాడు.

పది రోజుల క్రితం రామానంద్ తన అలవాటు ప్రకారం తెల్లవారు ఝామున లేచినప్పుడు బయటనున్న పెద్దగేటు దగ్గర ఏదో అలికిడి వినిపించి మెట్లు దిగి వచ్చాడు. ఎవరో కాషాయి వస్త్రాలు ధరించిన వ్యక్తి గేటు తలుపును అనుకొని బయట కూర్చుని, మూలుగుతూ రామానంద్ పేరు పలుకుతున్నాడు. వచ్చినది తన తండ్రి అని గుర్తుపట్టి, గేటు లోపలి గడియ తీసి తండ్రిని కౌగలించుకొన్నాడు.

మాధవమూర్తి ఒళ్ళు సలసలా కాగిపోతోంది. రామానంద్ తండ్రిని ఆ పరిస్థితి లోనే వదిలి, మేడమీది తన గదికి పరుగెత్తి, వేగంగా బట్టలు మార్చుకొని తన ఏ.టి.ఎమ్ కార్డునీ, చెక్ పుస్తకాన్నీ, సెల్ ఫోన్ నీ తీసుకొని కిందకి పరుగెత్తాడు. టాక్సీకోసం ఫోన్ చేసే ప్రయత్నంలో ఉండగా ఓ ఖాళీ ఆటో వెళ్తుండడం చూసి అపాడు. ఆటోడ్రైవరు సహాయంతో తండ్రిని ఆటోలో ఎక్కించి, వెంటనే హాస్పిటల్ కు తీసుకువచ్చి చేర్చాడు. ఓ రెండు గంటల తర్వాత మాధవమూర్తికి స్పృహ వచ్చింది. వెంటనే అతన్ని

స్పెషల్ వార్డులోని గదిలోకి మార్చారు. పక్కనే దీనంగా కూర్చున్న కొడుకుని చూసి మాధవమూర్తి కళ్ళలో ఓ వెలుగు వెలిగింది. కొడుకు చేతిని ఆప్యాయంగా నిమురుతూ తనకి కాలం సమీపించిందనీ, ఆఖరి దశలో




తన్ను చూడాలన్న దృఢసంకల్పంతో వచ్చాననీ చెప్పాడట. మాధవమూర్తి సన్యాసం తీసుకోవడానికి ముందు తనపేరిట పదిలక్షలు తన అకౌంట్ లోకి మార్చి, ఆ సంగతి తల్లికి చెప్పవద్దన్నాడట. తండ్రికి పూర్తిగా లివరు పాడైపోయిందనీ, ఊపిరితిత్తుల్లో క్షయవ్యాధి అలుముకొందనీ ఓ పక్షం కంటే బ్రతకడం కష్టమనీ, అయినా తమ ప్రయత్నాలు తాము చేస్తామని చెప్పారుట. మొత్తం అయిన రెండున్నర లక్షల బిల్లుకి రామానంద్ చెక్కు రాసి ఇచ్చేశాడట.

రామశాస్త్రి క్రిష్ణని చూస్తూ, "ఇప్పుడు రామానంద్ చెప్పిన విషయాలు చాలా ఆంతరంగికం. వాటిని గురించి నువ్వు ఎవరితోనూ చెప్పొద్దు. రేపు ఉదయమే మనం ముగ్గురం కూడా అంబులెన్స్ లో కూర్చుని మాధవమూర్తిగారి దేహాన్ని రామానందు ఇంటికితీసుకు పోదాం. మీరిద్దరూ విశ్రాంతి తీసుకోండి. నేను హాస్పిటల్ కి వెళ్ళి ఎలెక్ట్రికల్ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాట్లు చేసివస్తాను. ముఖ్యమైన బంధువులు వెంటనే పొరుగూర్లనుంచి రాలేరు కదా?"

"తనకేమైనా అయితే హాస్పిటల్నుంచే కైలాసభూమికి తీసుకుపొమ్మని నాన్నగారు చెప్పారు మరి?" అన్నాడు రామానంద్.

"చూడు రామానంద్, నువ్వు పదిరోజులుగా కాలేజీకి రాకపోవడం గమనించి కారణం కనుక్కోనే ప్రయత్నం చేస్తూండగా మీ కుటుంబం గురించి కొన్ని వివరాలు వేదమ్మగారు చెప్పారు. ఈ సంగతి మీ ఇంట్లో తెలియదు. చదువుకొన్న వ్యక్తిగా నీ తండ్రిని బ్రతికించుకోవడానికి నీ

ప్రయత్నాలు నువ్వు చేశావు. అది అభినందనీయం. కానీ సనాతన ధర్మపాలనలో మరణించినవారికి అంత్యక్రియలు కూడా సక్రమంగా నెరవేర్చాలి. నీ మేనత్తల చిరునామాలు లేదా ఫోన్ నెంబర్లు కానీ తెలుసా?"

"ఆఖరి అత్త నెంబరు నావద్ద ఉంది."

"అయితే వెంటనే ఆమెకి ఫోన్ చేసి పెద్దత్తలిద్దరికీ కూడా కబురు పంపమనీ, వారు వచ్చేవరకూ దేహం ఇంట ఉంచబడుతుందనీ చెప్పు."

రామానందు వెంటనే తన ఫోన్ తీసి, చిన్నత్తతో అయిదు నిముషాలు మాట్లాడి తనకోసమైనా అందరూ రావాలని పదేపదే అర్థించాడు.

"రామానంద్, నువ్వింకా విద్యార్థివే అయినా ఆ యింటి యజమానివి. అవసరమొస్తే ఎవరినైనా శాసించే అధికారం నీకుంది. నీ తండ్రికి అంత్యక్రియలు సగౌరవంగా జరిపే బాధ్యత నీమీదే ఉంది.. ఇంతకంటే నీకు నేను మరేమీ చెప్పదలుచుకోలేదు. మీరిద్దరూ కాస్త విశ్రాంతి తీసుకోండి. నేను ఫ్రీజర్ బాక్స్ ఏర్పాట్లు చేసి వస్తాను." అని రామశాస్త్రి బయటకు వెళ్ళాడు.

ఏర్పాట్లు చేసి తిరిగి వచ్చేసరికి ఇద్దరూ నిద్రపోతున్నట్టు కనబడ్డా రామానంద్ వెంటనే లేచాడు.

'నిద్రపట్టకపోయినా కనులు మూసి మనసును స్వాధీనంలో ఉంచుకో'మని చెప్పి రామశాస్త్రి కూడా కునుకు తీశాడు. ఉదయం

నాలుగింటికి రామశాస్త్రి ఇద్దర్నీ లేపాడు. ఆయన చెల్లెలు మూడు కప్పులతో కాఫీలు తీసుకువచ్చి, ఇచ్చి వెళ్లింది.

మర్నాడుదయం ఆరుగంటల-వేళ ముందుఆవరణని చీపురుతో తుడిచి, కలాపి చల్లి వెళ్లిపోబో-తున్న పనిమనిషి కాసులమ్మ గేటుబయట వచ్చిఆగిన అం-బులెన్స్ చూసి విస్తుపోయింది. అంబులెన్స్ లోంచి రామానందు, రామశాస్త్రి, క్రిష్ణ దిగారు.

రామానందుని చూసి కాసులమ్మ గేటు తలుపులు బార్లా తెరవగానే, అంబులెన్స్ ఆవరణలోకి ప్రవే-శించింది.

అలికిడివిని రామానందు తల్లీ, అమ్మమ్మా సింహద్వారం తలుపు తెరుచుకొని గడపదాటి బయ-టికొచ్చారు. అంబులెన్స్ లోంచి స్ట్రెచరని బయటకు లాగి,మరో ముగ్గురితోబాటు తానూ మో-సుకొస్తూన్న కొడుకుని చూసి, " ఏమిటిది రాము?" అని ప్రశ్నిం-చింది.

"ఆస్పత్రిలో పోయిన నాన్న గారు. గుమ్మానికడ్డం లే!" అన్నాడు రామానందు.

"అయ్యయ్యో, శవాన్ని ఇంట్లోకి తీసుకురావొద్దు! అలా బయటనే ఉంచేయండి. లేకపోతే ఇల్లు మైల పడిపోతుంది!"అంది రామానందు అమ్మమ్మ.

"ఆడదానివీ, అమ్మమ్మ-వీ అయిపోయావు. మరెవరై-నా ఈ మాటంటే మెడపట్టుకొని బయటకు గెంటేసేవాడిని. రెండు సంవత్సరాలనుంచీ ఇంటినే కాదు, అమ్మ మనసునికూడా మైలచేసి కూర్చున్నావు. ఎలాగూ గడపదాటి బయటకొచ్చావు కాబట్టి, మళ్ళీ లోపలికి అడుగు పెట్టకుండా మెట్లు దిగి మీ ఊరు వెళ్లిపో!" అన్నాడు రామానందు ఉద్రేకంగా. ఆవిడ బెదిరిపోయి మెట్లకి తన వైపునున్న అరుగు మీదకు అడుగు పెట్టింది.

స్ట్రెచర్ని లోపలికి తీసుకువెళ్లి ముందు హాల్లో దించారు. రామ-శాస్త్రి ఓ పక్కగా పోయి వేదమ్మకి ఫోన్ చేసి కబురు చెప్పాడు. "మీరు మిగిలిన వాళ్ళ ఇళ్ళకి మూడు రోజులవరకూ వెళ్లాల్సిన అవసరం లేదు కాబట్టి వెంటనే రండి." అని అర్థించాడు.

ఆ లోపుగా ఫ్రీజర్ బాక్స్ వచ్చింది. మాధవమూర్తి దేహాన్ని అందులో ఉంచిన తర్వాత ఫ్రీజర్ తెచ్చి ఎలక్ట్రికల్ కనెక్షన్ ఇచ్చిన వ్యక్తి-కీ, తమకి సహాయంచేసిన అం-బులెన్స్ డ్రైవరుకీ రామానందు సొమ్ములిచ్చి పంపించేశాడు. శవపేటిక దగ్గరికి ఓ కుర్చీ లాగి స్థాణువులా నిలబడ్డ తల్లిని కూ-ర్చోబెట్టాడు.

మరో పావుగంటలో వేదమ్మ వచ్చి రామానందుని పొదివిపట్టుకొని 'ధైర్యంగా ఉండు నాయనా,' అని చెవిలో మెల్లగా అంది. వేదమ్మ రామానందు తల్లిని లోపలికి తీ-సుకుపోయి ఆమె గదిలో కూర్చో-బెట్టింది. ఆ తర్వాత బయటకు వచ్చి వేదమ్మని లోపలికి తీసు-కుపోయి కూతురివద్ద కూర్చో బెట్టింది.

ఏదో అనబోయిన రామానందుని రామశాస్త్రి వారించాడు."నువ్వన్న ఆ రెండు మాటలు చాలు. వాళ్ళు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తిస్తా-రు. నువ్వు వారిని క్షమించి వది-లివేయడమే వారికి మరపురాని శిక్ష అయిపోతుంది."

ఆ సాయంకాలం ఆరు దాటేలోగా ముగ్గురు మేనత్తలూ భర్తలతో సహా టాక్సీలలో వచ్చారు. పోయి వదినగారి వద్ద వంతులవారీగా వెళ్ళి కూర్చుని, ఏ విధమైన అర-మరికలూ లేకుండా ఓదార్చారు. చీకటిప-డే వరకూ ఇరుగు పొరుగులూ, రామానంద్ స్నేహితులు, ప్రొఫె-సర్లూ వచ్చి పలకరించి పోతూనే ఉన్నారు. అల్యూమినం ఫ్యాక్టరీ యజమానులు వచ్చి రామా-నందుని పరామర్శించి వెళ్లారు. సుభాషిణి, కెమికల్ ఇంజనీ-రింగ్ ప్రొఫెసర్ కోదండం వచ్చి రామానందుకి ధైర్యం చెప్పారు. 12 రోజులయిన తర్వాత వచ్చిన బంధువుల్లో చాలామంది వెళ్ళి-పోయారు. రామానందు పెద్దత్త మాత్రం రామానందు పరీక్షల-య్యేవరకు నెలకి పైగా ఉండి, రామానందుకీ, అతగాడి తల్లికీ ధైర్యం నూరిపోసి వెళ్లింది.

రామానంద్ తేలికపడ్డ మనసుతో పెద్దపరీక్షలు ప్రతిభావంతం-గా రాశాడు 'రామశాస్త్రి లేనిదే తమంత తాముగా ఒక విద్యార్థి జీవితంలోకి తొంగిచూసి అంతటి సహాయం చేయగలరా?' అన్న ఆలోచనలో పడింది సుభాషిణి!

****

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు -9వభాగం

శ్రీ వేంకటేశ్వర స్వామి శంఖ చక్రాది ఆయుధములు ధరించి అందరి ముందూ విష్ణు స్వరూపంతో కనిపించగా అక్కడ ఉన్న వారు అంతా రామానుజుల తో స్వామి సాక్షాత్తు విష్ణువే అయితే ముందు నుండి శంఖ,చక్రాలు ఎందుకు ధరించ లేదు ఇప్పుడు ఎందుకు ధరించాడు అని అడిగారు .దానికి రామానుజులు అక్కడ ఉన్న వారందరికీ స్వామి వారు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు గాన చేతిలో ఎప్పుడూ శంఖ చక్రాలు ఉంటాయి.అయితే తొండమాన్ చక్రవర్తి అనేరాజు తన సైనిక బలం తో రాక్షసుల వంటి తన శతృవుల తో యుద్ధం చేస్తున్నప్పుడు శ్రీ వేంకటేశ్వర స్వామి అతనికి తన పంచాయుధాలు సహాయం గా పంపి విజయం లభించే విధంగా సహకరించగా ఈ విషయం లోకానికి తెలియాలి గాన మీరు ఆయుధములు ఏవీ ధరించ వద్దని స్వామి ని చక్రవర్తి వరం గా కోరుకోమన్నాడు.ఆ కారణం గా స్వామి ఆనాటి నుండి ఆయుధాలు లేకుండా అందరికీ కనిపించసాగారు.. తొండమాన్ చక్రవర్తి స్వామి వారి కి గొప్ప భక్తుడు ఎలా అయ్యాడో తెలియజేయమని అక్కడి వారు అంతా కోరగా రామానుజులు చెప్పడం ప్రారంభించారు .తొండ మాన్ చక్రవర్తి గత జన్మలో రంగ దాసు .ఇతడు శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు.ఇతని తో స్వామి కనిపించ కుండా మాట మాత్రమే వినిపించే విధంగా మాట్లాడుతూ భక్తా! గోపీనాధుణడు నా భక్తుడు అతడు నాపట్ల అపారమైన భక్తి ప్రపత్తులు గలవాడు. నన్ను కృష్ణుని గా చోళ దేశము లో హరిద్రా నదీ తీరంలో గల ఆలయం లో నాకు ఆనందం కలిగే విధంగా నిత్య ఆరాధనలు జరుపుతూ ఉండే వాడు.నేను అతనితో తిరుమల తిరుపతి కొండపైన స్వామి పుష్కరిణి కి దగ్గరగా చింత చెట్టు క్రింద ఉన్న పుట్టలో శ్రీ వేంకటేశ్వర స్వామి గా ఉన్నాను . కృతయుగంలో నన్ను శుశంఖ చక్రవర్తి ఆలయాదులు నిర్మించారు. యుగాలు గడిచి నందున ఆలయాదులు శిథిలమైన కారణంగా ఆకొండపై చెట్లు, పుట్టలు బాగా పెరుగగా నేను ఒక పుట్టలో ఉన్నాను.నాకు లోటు లేకుండా సకల సదుపాయాలు భూదేవి కల్పి స్తోంది. నన్ను బయటకు తీసి ధూప ,దీప ,నైవేద్యాదులతో ఆరాధనాదులు జరప డానికి గోపీనాధుడు నీ చెంతకు వస్తాడు.మీరు ఇరువురు నేను ఉన్న తిరుమల తిరుపతి కొండ కు వచ్చి నన్ను స్వామి పుష్కరిణి సమీపం లోగల చింత చెట్టు క్రింద నున్న పుట్ట నుండి బయటకు తీసి నా ఆరాధనాధులు గోపీనాధునికి అప్పగించి, నీవు అతనికి సహకరించమని తెలియజేయగా రెండు చేతులు జోడించి నమస్కరించి తన అంగీకారాన్ని తెలియ జేశాడు.రంగ దాసు గోపీనాధుడు కోసం ఎదురు చూస్తూ ఉండగా ఒకరోజు గోపీనాధుడు రావడం ఇద్దరూ కలసి తిరుమల తిరుపతి వెళ్ళి స్వామి అనుగ్రహం తో శ్రీ వేంకటేశ్వర స్వామి ఉన్న చోటు కై వెదుకగా "స్వామి పుష్కరిణి"కనిపించింది. దానికి సమీపంలో చింత చెట్టుక్రింద ఉన్న పుట్టలో వెదుకగా స్వామి లభించారు.స్వామి వార్కి తిరుమంజనం,అర్చనాదులు గోపీనాధుడు నిర్వహిస్తుంటే రంగ దాసు

పూలు ,పండ్లు వగైరా తెచ్చి స్వామి వారి ఆరాధన నిమిత్తం గోపీనాథునికి అందించగా ఆయన చక్కగా స్వామి వారికి పూజాది,నివేదనలు సమర్పించే వారు.రంగదాసు పూలతోట ఏర్పాటు చేశాడు .బావి తవ్వాలను కున్నాడు కాని ఏనాటి నుంచో ఉన్న రెండు బావులు బయట పడ్డాయి అవి ఒకటి శ్రీ తీర్థం,రెండవది భూ తీర్థం.వీటిని పరమాత్మ తిరుమంజనం, అర్చనాదులకు, వంటకు ఉపయోగించే వారు . ఇలా జరుగుతూ ఉండగా ఒక రోజు స్వామి వారి పూజకై పుష్పము లకు రంగదాసు బయలు దేరగా దారిలో "కుండలుడు "అనే గంధర్వుడు విమానం పై తన స్త్రీ లతో శేషాచలం కొండకు వచ్చి స్వామి వారిని సేవించు కుని అందమైన ఆపూల ,పండ్ల తోటలలోతన స్త్రీలతో క్రీడించుటను రంగదాసు చూస్తూ తాను వచ్చిన పని మరచి ఆగంధ ర్వుల చేష్టల ను చూస్తూ ఉండి పోయాడు . రంగదాసు తాను వచ్చిన పని పూర్తి గా మరచి ఆగంధర్వులను చూస్తో నే ఉన్నడు .వారు వెళ్ళి న తరువాత కోసిన పూలు చేతిలో వాడి పోవుట చూసి క్రింద పారవేసి వట్టి చేతులతో గోపీనాథుని చెంతకు రాగా స్వామి వారి కి పూలు తెస్తానని ఎక్కడికి వెళ్ళావు అని ఎంత అడిగినా మాట్లాడ లేదు.జరిగిన విషయం చెప్ప లేక తలదించుకుని నిలబడ్డాడు దాంతో సాక్షాత్తు స్వామి వారు రంగదాసు తో నీవు కామ కోర్కెలను జయించే లేక పోయావు.గాన చక్రవర్తి గా అవతరించి నీ కోర్కెలు అన్ని నెరవేర్చుకున్న తరువాత నా చెంతకు వద్దువుగాని అన్నారు . దాంతో రంగదాసు వెక్కి వెక్కి ఏడవ సాగాడు.స్వామి కంగారు పడకు నీవు చక్రవర్తి గా అవతరించి నప్పుడు నేను ప్రత్యక్షం గా నీకు అప్పు డప్పుడూ కనిపిస్తాను .నా ఆలయాదులు నీవే నిర్మిస్తావని తెలియజేయగా రంగదాసు సాష్టాంగ నమస్కారము చేసి తపస్సు కు వెళ్ళి తపస్సు చేస్తూ శరీరాన్ని వదిలి ఆకాశరాజు సోదరుడు చక్రవర్తి గా అవతరించి స్వామి వారి గర్భాలయము, రెండు ప్రాకారములు ,రెండు గోపురములు యజ్ఞశాల, వంటశాల, గోశాల, ధాన్యం కొట్టు మొదలైన నిర్మాణాదులతో పాటు స్వామి వార్కిమణులు,మాణిక్యాల తో కూడిన ఆభరణాలు చేయించి స్వామి వార్కి సమర్పించారు . అంతేకాదు ఆయన దర్శనానికి రహస్య మార్గాన్ని తనకోసం ఏర్పాటు చేసుకున్నారు.ఒక రోజు కృష్ణ శర్మ అను వశిష్ట గోత్రీకుడు గర్భవతి అయిన భార్య మహాలక్ష్మి ఆమె. తోపాటు కుమారుడు రాఘవుని తో చక్రవర్తి చెంతకు వచ్చి రాజా మాది దక్షిణ దేశము నందలి "చంద్రపురి అగ్రహారం"- మాఊరు. నేను కూర్ముడు అనే సద్బ్రాహ్మణుని కుమారుడను. నాతండ్రి మరణించిన కారణంగా అస్థికలను కాశీ క్షేత్రంలో ని గంగా నది లో కలపాలని నిశ్చయించు కున్నాను.నాకు నా తండ్రి, తల్లి , అత్తగారు తరుపు బంధువులు ఎవ్వరూ లేరు. నాభార్య గర్భవతి .నేను కాశీ వెళ్ళి వచ్చేంత వరకూ మీరే నాకుటుంబాన్ని పోషించాలని కోరగా రాజు కృష్ణ శర్మ కుటుంబానికి ప్రత్యేకించి ఒక గృహాన్ని ఏర్పాటు చేసి అందు ఆరు మాసాలకు సరిపడు ఆహారపదార్థాలు ఏర్పాటుచేసి అన్నీ మేము చూసుకుంటాం అసలు బయటకు రావద్దని అన్నారు . కృష్ణ శర్మ సంతోషం తో రాజుకు చెప్పి కాశీ యాత్ర కు నడిచి బయలు దేరాడు.నడక మార్గం లో కాశీ క్షేత్రం చేరి అస్తికులు గంగలో కలిపి కాశీ నాథుని పరిసరాలలో ఉన్న ఆలయాలను దర్శించి తిరిగి తన స్వదేశానికి నడిచి వచ్చి తొండమాన్ రాజు చెంతకు రాగా చాలా కాలమైనందున కృష్ణశర్మను గుర్తు పట్టలేక పోయాడు.చివరకు గుర్తు పట్టి యాత్రా విశేషాలు అడుగుతూ మరొక ప్రక్క మంత్రి కి వీరి భార్యా పిల్లలు ఎలా ఉన్నా రో చూడమని సైగ చేయగా మంత్రి వెళ్ళి చూడగా తలుపులు మూసి ఉన్నాయి ఎంత కొట్టి నా తలుపులు తీయక పోతే తలుపులు బద్దలు కొట్టి. లోపలికి వెళ్ళగా తల్లి ఎముకలు గూడు,ఆమె పొట్టలో మరో చిన్న ఎముకల గూడు,మరొక ప్రక్క కుమారుని ఎముకలు గూడు కనిపించాయి. ఈవిషయం రాజు గారి కి రహస్యంగా తెలియ జేయ గా రాజు కృష్ణ శర్మను స్నానం, సంధ్యావందనం,-భోజనాది కార్యక్రమాలకు పంపి

తను శ్రీ వేంకటేశ్వర స్వామి చెంతకు చేరి నా అశ్రద్ధ కారణం గా కృష్ణ శర్మ గారి కుటుంబం మరణించారు. నేను వారిని జాగ్రత్తగా కాపాడుతానని కృష్ణ శర్మ గారి కి మాట ఇచ్చాను. నేను చేసిన తప్పుకు నన్ను శిక్షించండి.మీరు ఏ శిక్ష వేసినా అనుభవిస్తా అంటూ ఏడుస్తూ పరమాత్మ ముందు నేలకు తలపెట్టి బాదు కుంటుంటే స్వామి కి రాజు పట్ల చాలా కోపం వచ్చింది .కాని కృష్ణ శర్మ కుటుంబం పూర్తిగా తన భక్తులు గాన చక్రవర్తి తో నీ తప్పు క్షమించ రానిది.ఇలాంటి తప్పు ఇంకో సారి చేస్తే క్షమించను . అని చెప్పి నీ వు ఆ బ్రాహ్మణుని తో ఏమని చెప్పావని రాజును ప్రశ్నించగా నీ కొండుకు నాభార్య తో కలసి వెళ్ళి నట్లు చెప్పానని చెప్పగా స్వామి వారి ఆదేశం మేరకు ఆశవాలపై విష్వక్సేనుల వారిచే "అస్థికూటము" నుండి పవిత్ర జల తీర్థము తెచ్చి జల్లడంతో చనిపోయి న వారు శరీరం తోపాటు ప్రాణాలు సైతం తిరిగి వచ్చి నట్లు ఒక గ్రంథం లో తెలియజేశారు . .మరియొక గ్రంథం లో నాభార్య మీ భార్య తో కలిసి పురుషులను చూడకూడని వ్రతం ఏదో చేస్తున్నారని తెలిసింది . అయితే ఏకాదశి వెళ్ళి న ద్వాదశి తో ఈ వ్రతం పూర్తి అవుతుందని రాజు తెలియజేశి నట్లు ఉంది స్వామి రాజు తో ఆయముకలు అన్నీ ఒక మేనాలో వేసుకుని ఈ క్షేత్రమునకు ఈశాన్యమున గల "అస్థితీర్థము" నందు మేనా తోపాటు ముంచగా అంతా ప్రాణములతో బ్రతికి బయిటకు వస్తారని స్వామి వారు తెలియజేశారు.చక్రవర్తి స్వామి వారు చెప్పినట్లు చేయగా తల్లి ఇద్దరు పిల్లలతో సహా అంతా బ్రతికి కృష్ణా శర్మ చెంత చేరి మేము ఇంత వరకూ శ్రీ వేంకటేశ్వర స్వామి చెంతనే ఉన్నామని తెలియజేస్తే నాభార్య పిల్లలు ఎంతో అదృష్టవంతులు నాకు ఆ అదృష్టం లభించలేదని బాధపడ్డాడు.తొండమన్ చక్రవర్తి కి కొంచెం గర్వం పెరిగిందని వేంకటేశ్వర స్వామి గమనించి అతని గర్వం తొలగించాలని భావించి రాజు బంగారు పుష్పము లతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజిస్తూ ఉండగా ఆ బంగారు పుష్పము లపై స్వామి వారి చెంత మట్టి ముద్దలు ఎక్కడ నుండో పడుతుంటే చక్రవర్తి ఛీ...ఛీ.. అని ఆ మట్టిని తొలగించ బోతుంటే, ఆగు ఆ మట్టి నా భక్తుడు నాకు అందించిన కానుక. అని స్వామి పలుకగా చక్రవర్తి మట్టి తోనా మీకు ఆరాధన......అన్నాడు.అమాటకు స్వామి నీకు బంగారం ఉంది కాబట్టి బంగారు పుష్పము లతో పూజిస్తున్నావు. అతనికి అందుబాటులో మట్టి ఉంది.ఆమట్టి తోనే పూజిస్తున్నాడు. నాకు ఆనందమే కారణం అతడు ఒక కుమ్మరి కుండలు చేసు కొని వాటిని అమ్మకుని బ్రతుకేవాడు . అతని పేరు భీముడు మీ రాజ్యం లో నే మట్టి కుండలు చేసుకుని అమ్ముకుని బ్రతుకుతాడు.ఇంత వరకూ నన్ను ఏ కోరికా కోరని వాడు.నాకు మంచి భక్తుడ. అని చెప్పగా చక్రవర్తి నాకు భీముని దర్శించాలని ఉంది అన్నాడు.గుర్రంమీద లేదా బండి మీద వెళ్ళవద్దు అని స్వామి వారు చెప్పగా చక్రవర్తి కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా నడిచి వెళ్ళాడు. భీముడు ఒక పూరి పాక లో మకాం ఉంటున్నాడు . పాక లోపలికి వెళ్ళి చూడగా శ్రీ వేంకటేశ్వర స్వామి,అలివేలు మంగమ్మ ఆ ఇంట్లో చాపమీద కూర్చున్నారు.భీముడు అతని భార్య సమాలిని పాదపూజసి నైవేద్యం గా అన్నాం తినమని ప్రార్థించగా సరే అన్నారు మట్టి కుండ పెంకుల లో పెట్టిన అన్నం స్వామి తిన్న తరువాత మీ కు ఏం కావాలో కోరుకోమంటే ఆదంపతులు ఇద్దరూ మాకేమీ వద్దు.మీరు చల్లగా ఉంటే చాలు అన్నారు. దాంతో భీముడు అతని భార్యను తొండమాన్ చక్రవర్తి చూస్తూ ఉండగా వైకుంఠం విమానం. పై పంపేశారు.దాంతో తొండమాన్ చక్రవర్తి కూడా తపస్సు కు వెళ్ళి పరమాత్మ అనుగ్రహం పొందాడు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ,వారిని ఆరాధించే వారికి వారు కోరుకున్న సమస్త కోరికలు తప్పని సరిగా నెరవేరుతాయని రామానుజుల వారు తెలియజేశారు.రామానుజులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శంఖ, చక్రాలు అందించి స్వామి వారి ని శ్రీ మన్నారాయణుని యొక్క అవతారమూర్తి గా గుర్తింపజేసి. భక్తులకు ఆనందాన్ని కలుగ జేశారు . అసలు గురువే శిష్యులకు శంఖ,చక్రాలు అందించాలి.రామానుజులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కిశంఖ, చక్రాలు అందించారు

గాన తిరుమల తిరుపతి గర్భాలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారు రామానుజులు వారి ని గురువు భావించి ఆయన ముందు శిష్యునిగా నిలబడి ఉన్నట్లు కనిపిస్తారు.

(ఇంకా ఉంది)


# జ్యోతిర్లింగ యాత్ర



**పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలు**
**పన్నెండవది (12) శ్రీ ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం**

డా॥కె.రామానందం

**ఇళా పురే రమ్య విశాల కేస్మిన్ `సముల్లసంతంచ జగద్వరేణ్యం।**
**వందే మాహోదారతర స్వభావమ్ `ఘృష్ణేశ్వరాఖ్యం శరణం ప్రపద్యే॥**



భావం: రమ్యము, విశాలము అయిన శివాలయము అను పుష్కరిణీ తీరమున ఇళాపురము నందు విరాజిల్లువాడు, జగద్వరేణ్యుడు, వెలుగును వెదజల్లు స్వభావం కలవాడైన ఘృష్ణేశ్వరునికి నమస్కరిస్తున్నాను.

మనదేశంలోని పవిత్ర జ్యోతిర్లింగాలలో పన్నెండవది, చివరిది శ్రీ ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం. ఈ జ్యోతిర్లింగం మహారాష్ట్రలోని ఎల్లోరా గుహలకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఔరంగాబాద్ పట్టణానికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. మహారాష్ట్ర రాజుల్లో ప్రసిద్ధి చెందిన భాంస్లే, హోల్కార్ రాజులకు ఘృష్ణేశ్వరుడు ఇష్టదైవం. ఈ దైవప్రసాదుడే ప్రసిద్ధి చెందిన చత్రపతి శివాజీ అని స్థానికులు అంటారు.

**అమ్మవారి అరిచేత పుట్టిన జ్యోతిర్లింగం:**



ఈ పుణ్యక్షేత్రం వివరాలు పద్మపురాణం, కాశీఖండంలో ఉన్నాయి. కాశీఖండంలో ఇక్కడి పరమేశ్వరుని 'కుంకుమేశ్వరుడు' అని పిలిచేవారు. ఒక పర్యాయం ఇచ్చట పర్వతప్రాంతంలోని కామ్యక అర్యణంలో శివపార్వతులు నివసించారట. అప్పుడు ఒకరోజు పార్వతి దేవి తన ఎడమ చేతిలోని కుంకుమను, కుడి అనామిక చేతితో రుద్దుతుండగా, ఆమె చేతిలో ఒక జ్యోతి ప్రజ్వరిల్లించిందట. ఆ జ్యోతిని అక్కడే ఉన్న శివలింగంలో ప్రవేశపెట్టిందట. కుంకుమలో నుండి వెలసిన జ్యోతి స్వరూపుడయినందున ఇక్కడ శివుడికి కుంకుమేశ్వరుడని పేరు వచ్చిందట. పరమేశ్వరుడు కాంతి లింగంగా పూజలు అందుకుంటున్న ఈ ఆలయం ఔరంగాబాద్‌లోని పేరుర్‌లో ఎల్లోరా గుహలకు దగ్గరగా ఉంటుంది. ఈ ఘృష్ణేశ్వరుడిగా అవతరించిన పరమేశ్వరుడిని దర్శించుకుంటే సంతానాభివృద్ధి కలిగి కోరిన కోరికలు నెరవేరుతాయట.

ఘృష్ణేశ్వరం అని పేరు ఎలా వచ్చింది?

పార్వతి దేవి అరచేతిలోని కుంకుమను ఘర్షణ (రుద్దడం వలన) చేయడం వలన ఘృష్ణేశ్వరమని పేరు వచ్చిందని ఒక వివరణ. ఇక్కడ లింగంపై ఒక కామధేనువు రోజూ వచ్చి తన పాలతో శివునికి అభిషేకం చేసి వెళ్లేదనీ, ఆ గోవు పాదాలకు లింగానికి మధ్య జరిగిన ఒరవడి వలన ఆ ప్రదేశానికి ఘృష్ణేశ్వరమనే పేరు వచ్చిందని మరో కథ.

ఘృష్ణేశ్వరం గురించి ఇంకొక కథ ప్రచారంలో ఉంది. పూర్వం దేవగిరి పర్వత ప్రాంతంలో (ప్రస్తుతం దౌలతాబాద్) సుధర్ముడు అనే సద్ బ్రాహ్మణుడు ఉండేవాడట. అతని భార్య సుదేహి వారిద్దరూ అన్యోన్యంగా జీవించేవారు. వారికి సంతానం కలగలేదు. అందుకే సుదేహి తన చెల్లెలని వివాహమాడమని భర్తను కోరుతుంది. భార్య మాటను కాదనలేక అతడు అంగీకరిస్తాడు. ఆమె చెల్లెలు పేరు ఘృష్ణ. ఆమె శివ భక్తురాలు. ప్రతిరోజు మట్టితో 101శివలింగాలను తయారు చేసి పూజించి ఆ తరువాత నీటిలో నిమజ్జనం చేసేది. కొన్నాళ్ళకు ఒక కుమారుడు జన్మిస్తాడు. సుదేహి ఆ అబ్బాయిని ప్రేమతో చూసినా, ఆ అబ్బాయి ఆమెకు దూరంగా ఉంటాడు. కాలక్రమంలో ఆ పిల్లాడికి వివాహం జరగడం, అంతా ఆనందంగా ఉండటాన్ని గమనించిన సుదేహి తట్టుకోలేకపోయింది. క్రమంగా సుదేహి ఆ అబ్బాయి పట్ల ద్వేషం పెరిగి, చివరికి అతడిని చంపి వేస్తుంది. ఆ విషయం తెలుసుకున్న ఘృష్ణాదేవి ఘోరతపస్సు చేసి శివానుగ్రహం వల్ల తన కుమారుడు తిరిగి జీవించినట్లు చేస్తుంది.




తపస్సు వల్ల ఇక్కడ శివుని ప్రత్యక్షమైనందువల్ల పరమేశ్వరుడు కొలువు తీరాడని క్రమంగా ఘృష్ణేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడని స్థానికులు చెబుతారు.

ఘృష్ణేశ్వరాలయం విశాలంగా, చూడముచ్చటగా కానవస్తుంది. ఎరుపు రంగు ఇటుకలతో ఐదు అంతస్తుల్లో నిర్మించిన ఈ ఆలయాన్ని ఒకప్పుడు ఢల్లీ సుల్తాన్ ధ్వంసం చేశాడట. అయితే ఇండోర్ రాణి అయిన అహల్యాబాయి హోల్కర్ 18 వ శతాబ్దంలో ఆలయాన్ని పునర్నిర్మించింది. ఆలయానికి వచ్చే భక్తులు నేరుగా గర్భగుడిలోకి ప్రవేశించవచ్చు. పరమేశ్వరుని తనివితీరా స్పృశించి పూజించవచ్చు. భారతీయ శిల్పకళకు ఒక విశిష్ట నిదర్శనం. గుడి ఆవరణలో ఒక పెద్ద, అందమైన నంది విగ్రహం ఉంది. ఆలయ గోడల మీద, శిఖరం మీద దశావతార శిల్పాలు, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల శిల్పాలు చక్కగా అమర్చబడ్డాయి.

**శివరాత్రి వైభవం:**

ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఒక సాంప్రదాయంగా వస్తున్నది. వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకుంటారు. ఈ పర్వదినాన స్వామివారిని పల్లకీలో సాయం సమయాన శివ తీర్థానికి తీసుకుని వెళ్లి శివునికి స్నానం, అభిషేకం, పూజలు చేసి తిరిగి దేవాలయానికి తొడ్కొని వస్తారు.

శివ తీర్థం అత్యంత మహిమాన్వితమైన, ఔషధ యుక్తమైన తీర్థం. దీనిని బ్రహ్మదేవుడు సలరాజుకు అనుగ్రహించినట్లు స్థల పురాణం చెబుతున్నది. పూర్వం సలరాజు అనే రాజావారు ఈ ప్రాంతాన్ని పరిపాలించేవారు. ఒక పర్యాయం రాజుగారు వేటకై అడవులకు వెళ్లి అడవిలో యావత్తు జంతు జలాన్ని చంపివేస్తాడు. ఆ ప్రాంతమందు తపస్సు చేసుకుంటున్న గౌతమ మహర్షి అందుకు ఆగ్రహించి, సలరాజును శపిస్తాడు. ఆ శాప ప్రభావం వల్ల సలరాజు శరీరమంతా పురుగులమయం అవుతుంది. కొన్ని రోజుల తర్వాత ఆ రాజావారు వేటకు వెడతారు. రాజుగారికి వేట నిమిత్తం ఒక జంతువు కూడా దొరకలేదు. అలసిపోయిన రాజుగారికి దాహం వేస్తుంది.. ఆ ప్రాంతం నందు ఉన్న శివాలయానికి చేరుకుంటాడు. అక్కడ ఆవు గిట్టల వల్ల ఏర్పడిన గుంటలలో ఉన్న కొద్ది నీటిని తీసుకుని పెదవులు తడుపుకుంటాడు. ఆ నీటిలోని మహిమ వల్ల రాజు గారి ముఖము నుండి పురుగులు మాయమవుతాయి. అయితే ఆయన శరీర ఇతరభాగాలలో ఇంకా పురుగులు ఉంటాయి. వాటిని నిర్మూలించుకొనుటకు రాజుగారు బ్రహ్మదేవుని అనుగ్రహం నిమిత్తం తపస్సు చేస్తాడు. బ్రహ్మదేవుడు సలరాజు తపస్సుకు ప్రసన్నుడై రాజుగారి కోరికను మన్నించి అతని శరీర-




మంతటా పురుగులు లేకుండా చేయడానికి అవసరమైన తీర్థాన్ని ప్రసాదిస్తాడు. అంతేకాకుండా ఆ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలు నిమిత్తం ఆ తీర్థ జలం ఉపయోగపడుతుందని వరం ఇస్తాడు. కోరిన వరాలను బ్రహ్మదేవుడు అనుగ్రహించడంతో అక్కడ శివతీర్థం ఏర్పడిరదంటారు.

ఈ శివాలయ తీర్థం గురించి ఇంకొక కథ కూడా ఉంది.

పూర్వం ఇచ్చట కామ్యక వనంలో కొంతకాలం శివపార్వతుల నివాసమున్నారట. అప్పుడు పార్వతీదేవికి దప్పికయినప్పుడు నీరు ఎక్కడా దొరకలేదట. శివుడు తన త్రిశూలాన్ని భూమిలో గుచ్చగానే పాతాళ గంగ పైకి ఎగసి వచ్చిందట. అమ్మవారి దాహం తీరింది. ఆ గంగే శివ తీర్థమయిందని శివపురాణం పేర్కొంటుంది.

తీర్థానికి ఎనిమిది దిశల అష్ట తీర్థాల మందిరాలున్నాయి. పవిత్ర తీర్థాలు (కాశీ, గయ, గంగ, విరజ, విశాల, నాసిక, త్రయంబకేశ్వర, ద్వారావతి సంగమం) ఈ శివాలయ తీర్థంలో స్నానం చేసే భక్తుల యొక్క రుగ్మతలు ఏవైనా నయమవుతాయని విశ్వాసం. ఈ కామ్యక వనంలో శివపార్వతుల నివశించినపుడు కాకులు రాకుండా శివుడు ఆదేశించాడు. ఇచ్చట అరణ్యంలో అనేక పక్షులు, జంతువులు కనిపిస్తాయి. కానీ కాకులు మాత్రం కానరావు.

ఘృష్ణేశ్వరాలయానికి రెండు పర్లాంగుల దూరంలోనే ప్రఖ్యాతి చెందిన లక్ష వినాయక దేవాలయం ఉంది. దేశంలోని 21 గణేష పీఠాలలో ఇది ఒక దేవాలయం. ఈ లక్ష వినాయకుని దర్శించిన పిమ్మటనే భక్తులు ఘృష్ణేశ్వర్ ఆలయాన్ని దర్శించుకుని పునీతలవుతారు.

సింహరాశి వారికి పూజనీయమైన జ్యోతిర్లింగం శ్రీ ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం. సింహరాశి సూర్యునికి స్వగృహం. ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగ దర్శనం ''ఇళా పురే రమ్య విశాల కేస్మిన్ `సముల్లసంతంచ జగద్వరేణ్యం। వందే మాహోదారతర స్వభావమ్ `ఘృష్ణేశ్వరాఖ్యం శరణం ప్రపద్యే॥'' శ్లోకాన్ని పఠించడం వల్ల సర్వ దోషాల నుండి విముక్తులు కావచ్చును.

శ్రీ ఘృష్ణేశ్వరుడు చాలా మహిమ కలవాడు. ఈ స్వామిని పూజిస్తే సంతాన భాగ్యం కలుగుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని భక్తులు విశ్వాసం. అందుకే నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చి ఘృష్ణేశ్వరుడిని దర్శించుకుంటారు. భక్త రక్షకుడు, భక్తులకు, ఆశ్రితులకు మోక్షమునిచ్చే వారని తెలుపుటకు అనేక గాథలు ఉన్నవి. ఆయనకు అందరూ సమానులే. ఆయన దయకు ఎవరైనా పాత్రులే. కావలసినది ఈయన మీద నిర్మలమగు భక్తి మాత్రమే. స్వామిని భక్తి శ్రద్ధలతో అర్చించినచో అన్ని రోగములు నయమవును.

ఈ క్షేత్ర దర్శనం వల్ల మానసిక శాంతి కలుగుతుంది. సకల పాపముల నుండి ముక్తులగుదురు.

`ఓం నమ: శివాయ

సమాప్తం.

# మధుర స్వప్నం

ఉషారాం



మామ్మను తలుచుకుంటే వసుధకు తన చిన్నప్పటి రోజులు గుర్తుకొస్తాయి.

తన మామ్మ చెప్పే భారత, రామాయణ కథలు, రాజుల కథలు వింటూ, ఆవిడ నేర్పించే పాటలు, మంగళ హారతులు పాడుతూ, కార్తిక మాసంలో ఆ ఊరి చెరువులో స్నానం చేసి, శివాలయానికి వెళ్లి పూజ చేసుకుని తిరిగి రావడం. గుడి నడిచే దూరమైనప్పటికీ మసక చీకటిలో అంత పొద్దున్నే వెళ్లడం కష్టమని , గుడి దగ్గర ఉన్న చిన్న మామ్మ ఇంట్లో పడుకుని పొద్దున్నే దేవుని దర్శనం చేసుకోవడం

చాలా చక్కటి అనుభవం. వచ్చేటప్పుడు సూర్యకిరణాల వెలుగులలో తనని పిలుస్తున్నట్టు అనిపించే చెరువు లోని తామర పూలు ఎంతో ఆకర్షించేవి. మామ్మ మటుకు చెరువులోకి దిగడం పువ్వులు కోయడానికి ప్రయత్నించడం మాత్రం చేయనిచ్చేది కాదు, ఆవిడకి నీళ్లు అంటే భయం, జలం బలిగోరుతుందంటారు జాగ్రత్తగా ఉండాలి,, అనేది, కానీ కార్తిక స్నానం చేయాలని కోరిక, అక్కడివాళ్ళు ఎవరైనా రెండు మూడు పూలు కోసిస్తే మురిపంగా వాటిని చూస్తూ, అవి వాడకుండా ఉంటే బాగుండును అనుకునేది. తనకొచ్చే సందేహాలు అన్నిటికీ చాలా ఓపిగ్గా సమాధానాలు చెప్పేది, విసుగు అనేది లేదావిడకు . అన్నట్టు మర్చిపోయాను, అంతకు ముందు వచ్చే అట్లతద్ది పండుగ ఆడపిల్లలదే, అప్పుడు చూడాలి ఇంట్లో సందడి, పెద్దపెద్ద వేప చెట్లకు ఉయ్యాలలు కట్టి , మరి ఊడలతో ఉయ్యాలలూగడం, అట్ల తద్ది పండుగ వేడుక చేసుకోవడం చాలా సహజంగా ఉండేది, అట్లతద్ది, ముందు రోజు సాయంకాలమే రోట్లో గోరింటాకు రుబ్బి అమ్మ అందరి చేతులకి చందమామ పెట్టి చేతి వెనకాలదిష్టి చుక్క పెట్టేది. గోరింటాకు పండే లోపల చీకటి పడడం గోంగూర పచ్చడి వేసి అందరికీ నోట్లో పెట్టేది నాకంటే నాకని పోటీలు పడి అన్న ముద్దలు మింగడం చేసేవాళ్ళం, ఆరోజులన్నీ తలుచుకుంటేనే తనకెంతో ఆనందం.



తెల్లవారు జామునే అమ్మమ్మ అందరిని నిద్ర లేపి గోంగూర పచ్చడి కలిపి ఉల్లిపాయ వేసి తినేసి ఆడుకోడానికి వెళ్ళమనేది. ఆ మసక చీకట్లోనే

ఎవరి చేయి ఎలా పండిందని వీధిలైట్ల వెలుగులో చూసుకుని మురిసిపోవడం. గోరింటాకు పండడాన్ని బట్టి నీకు ఇలాంటి భర్త వస్తాడంటూ వేళాకోళాలు చేసుకోవడం , అట్లతద్దో అంటూ పాటలు పాడడం ఆడతూ నవ్వుకోవడం వెన్నెల వెలుగుల్లో స్నేహితులతో ఆడుకోవడం పందెలు వేసుకుని ఎక్కువ దూరం ఊపమని ఉయ్యాలలు ఊగడం, ఎంతో బాగుండేది.

(సశేషం)

# గజేంద్ర మోక్షము

ఆచార్య డా. శనగవరపు కృష్ణ మూర్తి శాస్త్రి



జలచరము మకరికి వనచరము కరికి
కలిగె కలహము, కడకును కరికి కలిగె
చక్రి నీ కృప, మకరికి చక్రపు కృప
క్షీర సాగర శయన శ్రీ కృష్ణ మూర్తి. ---1

మద గజము సరసు దిగగ మకరి ఒడిసి
కాలు పట్ట భీకర పోరు కరి మకరుల
మధ్య జరగంగ నొక పరి మకరి గెలుచు
నొకపరి కరి గెలుచు సాగె యుద్ధ మటుల --2

వత్సరంబులు వేయి చివరకు హస్తి
బలము తగ్గి యశక్తుడై నలివి గాక
శరణు నీవన్న శ్రీ హరీ! కరిని కాచి
నా  గజేంద్రుని  కథ వినవయ్య కృష్ణ! -- 3

త్రికూట పర్వత వర్ణన
పాల సంద్రమందు త్రికూట పర్వతంబు
కలదు పదివేల యోజనంబుల పొడవు వె
డల్పు టెత్తులు ప్రకృతి కళా విశేష
వైభవంబులను తెలియ పరచు చుండు --4

రజిత కాంచన లోహంబుల శిఖరాలు
మూడు శృంగములను నట్లు మూరు చేయు(అ-
తిశయించు)
త్రిగుణముల ప్రతీక లగుచు తేట పరచు(స్పష్టము
జేయు)
వివిధ సెలయేర్లు పారుచు వినుట కింపు--5

ధ్వనులు చేయు, పువ్వులు సుగంధములను వెద
జల్లు చుండు, ఫలంబులా స్వాద ములను
గొల్పు ,దేవతల్ ,కిన్నెరుల్ కొండచరియ
లందు నడయాడు చుందురు, రత్న ఖనిజ ---6

ధాతువుల్ మిక్కుటంబులై తనరు చుండు
వజ్ర, కనక మాణిక్యముల్పగడ మణులు
నీల, వైఢూర్య, కెంపులు, నెలవు కొనుచు
సుందర మగు వనంబులు, శోభ నొప్పు  --7

పుష్ప, ఫల, యౌషధపు, వృక్షములును కాయ
గూరలాకు కూరల చెట్ల గుంపులుండు
పర్వతంబది ప్రకృతియే పరిమళించు
సాధు, క్రూర జంతువులట సంచరించు --8

బోయ జాతులతో, నెను బోతు, లెలుగు
బంట్లు, ఖడ్గ మృగంబులు, పాములు, చమ
రీ మృగము లీల పురుగుల్ కరీంద్రగుంపు
లు, శరభంబులు, సింహంబులు, మహిషములు--9

హరిణులు పులులు, వానరు లాదులున్న
రాజ హంసలు, కొంగలు, రా చిలకలు
కోయిలలు, గ్రద్దలున్ గుడ్లగూబలు, పలు
కాకులు, నెమళ్ళతోమధు కరములుండి,--10

పలు జలాశయముల తోడ పలు జలచర
. ములు మకరముల, మండూకముల ఝషముల,
పీతలును గల్గిన నదులు ,వేడ్క జేయు
పలు సరోవరంబుల తోడ పర్వతములు  ---11

పరిఢ వించు చుండెను గద వాసు దేవ !
క్షీర సాగర శయన శ్రీ కృష్ణ మూర్తి.
అచటి ప్రకృతి త్రిగుణముల కాల వాల --12

పై సకల చరా చరముల బంది చేయు
మోహ పాశము, పాల సముద్రమనెడి
యాత్మ స్వచ్ఛతన్ వీడి సుఖంబులనుచు--13

(సశేషం)


చెలరేగిపోయిన
ఇషాన్ కిషన్
ce: IANS/Suresh Kumar


మళ్ళీ బరిలోకి ధోని

RNI No. TELTEL/2011/39497 APRIL2025 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st April Date of Posting:8th April

SLIM Healthcare Associates
We Win When Our Patients Win

Accepting New Patients!
(281) 240-0311

3519 Town Center Blvd S, Ste B
Sugar Land, TX 77479
www.Slimhealthcaretx.com

SLIM HEALTHCARE ASSOCIATES

Primary Care Physicians
Board Certified Internal Medicine Physicians
Immigration Physicals
Personalized Attention to Every Patient
Aviation Medical Exams
FAA Authorized AME

U.S. Citizenship and Immigration Services



Ranganath Kandala, MD | Vijay Korimilli, MD | Aparna Tamirisa, MD | Tamirisa Renu, MD

Most Major Insurances Accepted

Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.